నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
శనివారం 17-2-2024 పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## ఘనంగా రథసప్తమి వేడుకలు

**స్వామివారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు**

**ఇతర రాష్ట్రాల నుండి తరలివచ్చిన భక్తులు**





**శ్రీకాకుళం,ఫిబ్రవరి16, మేజర్‌న్యూస్:** కలి యుగ ప్రత్యక్ష దైవం శ్రీ సూర్యనారాయణ స్వామివారి రథసప్తమి వేడుకలు అర్థరాత్రి 12.30 గంటల నుండి స్వామి వారికి అభిషే కాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామివారి నిజరూప దర్శనానికి జిల్లా నలుమూలల నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ముందుగా విశాఖ శారధాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర్య సరస్వతి ప్రారంభించి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక మిగతా 2లో

## బిగ్ ఫైట్





**ఎంపీ ఎంవీవీ వర్సెస్**
**ఎమ్మెల్సీ వంశీకృష్ణ**
**నువ్ నా వెంట్రుక పీకలేవ్.. వంశీ**
**- ఎంపీ ఎంవీవీ**
**ఈస్ట్ లో నువ్.. ఎలా గెలుస్తావో**
**చూస్తా - ఎమ్మెల్సీ వంశీ**
**రోడ్డునపడ్డ తూర్పు రాజకీయం**




**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్ :** ఆయన ఎమ్మెల్సీ..లోకల్ పొలిటీషయన్ ని అంటారు. మరొకరు ఎంపీ.. ఎప్పుడొచ్చామన్నది.. ఎక్కడ నుంచి వచ్చామన్నది కాదన్నయ్యా బుల్లెట్ దించామా లేదా అనేది ఆయన డైలాగ్. ఈ రెండు డైలాగ్ లతో ప్రశాంత విశాఖ రాజకీయాల్లో కాక రేపుతోంది. విశాఖ తూర్పు నియోజకవర్గంలో నువ్వెంత.. అంటే నువ్వెంత అని రచ్చ కెక్కుతున్నారు. నువ్ నా వెంట్రుక పీకలేవ్ అంటే.. నువ్ నాదీ కూడా పీకలేవ్ అంటూ కౌంటర్ ఇచ్చుకుంటున్నారు. ఈ ఇద్దరి నేతల తిట్ల పురాణం విశాఖ రాజకీయాల్లో వేడిని రగిలిస్తున్నాయి. విశాఖలో నడి రోడ్డు మీద కాకరేపుతోంది, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ వర్సెస్ ఎమ్మెల్సీ వంశీకృష్ణ మధ్య ఇప్పుడు బిగ్‌ఫైట్ నడుస్తోంది. ఎంవీవీ అక్రమాలు, ఎంవీవీ బిల్డర్స్ పేరిట విశాఖ పరిసరాల్లో సాగిస్తున్న భూకబ్జాలను ఆధారాలతో సహా బైటపెడతా, నిన్ను మీ ముఖ్యమంత్రి కూడా కాపాడలేరు.. అంటూ ఎంపీ మీద ఒంటికాలి మీద లేచి వంశీకృష్ణ నిన్న వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ ఎమ్మెల్సీగా మిగతా 2లో

## కొణతాలను కలసిన
# నాగేంద్రబాబు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్ :** గత కొద్ది రోజులుగా ఉమ్మడి విశాఖ జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్న సినీ నటుడు నాగబాబు శుక్రవారం నగరంలో కొందరు ముఖ్య నేతలను కలిసారు. బీచ్ రోడ్డులో ఉంటున్న మాజీ మంత్రి కొణతాల రామకృష్ణను మర్యాదపూర్వకంగా జనసేన నేత నాగబాబు కలిసారు. వీరిద్దరూ సుధీర్ఘంగా చర్చలు జరిపారు. ఉత్తరాంధ్ర రాజకీయాల పై చర్చ జరిగినట్టు చెబుతున్నారు.



## విజయనగరంలో
# శంఖారావం సభ

**టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రసంగం**



**ఉత్తరాంధ్ర అమ్మలాంటిది..అమ్మ ప్రేమకు**
**కండీషన్స్ ఉండవు..ఇక్కడి ప్రజల ప్రేమకూ కండీషన్స్ ఉండవు**

**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర టీడీపీకి కంచుకోట. ఉత్తరాంధ్ర ప్రజల స్పీడు కూడా వేరు. మంచి పని చేస్తే జీవితాంతం గుర్తుం చుకుంటారు..తప్పు చేస్తే పాతేస్తారు.విజయనగరం జిల్లా అంటేనే రాజసం గుర్తొస్తుంది. విజయనగరం జిల్లా అంటేనే ప్రశాంతత గుర్తొస్తుంది. పైడితల్లి అమ్మవారు ఉన్న పుణ్యభూమి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నడయాడిన గొప్ప నేల ఈ విజయనగరం జిల్లా. ఇంత పవిత్రమైన భూమిలో శంఖారావం చేపట్టి మీ ముందు నిలబడటం నా అదృష్టం.సైకో జగన్ నిన్న ఒకసభలో మాట్లాడుతూ...చొక్కా చేతులు మడతపె ట్టాలని వారి కార్యకర్తలకు చెబుతున్నాడు. ఇటు పసుపు సైన్యం, అటు జనసైనికలు కలిసి నీ కుర్చీ మడతపెట్టే రోజులు రాబోతున్నాయి. నీ బ్యాచ్ కు బూమ్ బూమ్, ఆంధ్రాగోల్డ్ కావాలి..కానీ మా కార్యకర్తలకు పసుపు జెండా చూస్తేనే ఎక్కడాలేని ఉత్సాహం వస్తుంది. మా జోలికి రావొద్దు మై డియర్ జగన్. రెండు నెలల్లో నీ కుర్చీ మడతపెట్టే బాధ్యత మేము తీసుకుంటాం. జగన్ వాస్తవంగా ఒక ప్యాలెస్ మిగతా 2లో



## ఘనంగా
# రథసప్తమి వేడుకలు

**భక్తులతో కిటకిటలాడిన రాజుపాలెం, సుంకరమెట్ట ఆలయాలు.**
**దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి అమర్నాథ్.**



అనకాపల్లి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్: అనకాపల్లిలో రథసప్తమి వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని రాజుపాలెం గ్రామంలోని, అనకాపల్లి పట్టణంలోని సంకరమెట్ట సూర్యనారాయణ స్వామి దేవాలయాల్లో వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా భక్తుల రద్దీతో, సూర్య నామాలతో ఆయా ఆలయాలు మారుమ్రోగాయి. ఈ సంధర్భంగా ఎర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఆలయ ఛైర్మెన్ కే ఎమ్ నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్, వైసీపీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, ఎంపిపి గొర్లి సూరిబాబు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, యువజన నాయకులు జాజుల రమేష్, వైసీపీ రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి బొడ్డేడ లక్ష్మీనరసింహారావు, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## భారత్ బంద్‌తో ఎరుపెక్కిన వీర బొబ్బిలి

**బిజెపి పాలకుల కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక,**
**ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సార్వత్రిక సమ్మె విజయవంతం**



**బొబ్బిలి, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** సంయుక్త కిసాన్ మోర్చా, భారత కార్మిక సంఘాల ఐక్యవేదికలు ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం బంద్ విజయవంతం అయ్యింది.ఈ మేరకు బొబ్బిలిలో రైతులు, కార్మికులు వందలాదిమంది పాల్గొని పట్టణ పురవీధుల్లో పట్టణ కళాసి సంఘం ఆఫీస్ నుంచి చర్చి సెంటర్, సిరిపురపు వీధి, మేదరబంద జంక్షన్, మార్కెట్, గాంధీ బొమ్మ సెంటర్, వేణుగోపాలస్వామి కోవెల మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకుర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ వ్యవసాయ రంగాన్ని స్వదేశీ, విదేశీ సామ్రాజ్యవాద కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు మిగతా 2లో

### శారదాపీఠంలో సూర్యారాధన
## ఘనంగా రథ సప్తమి వేడుకలు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్ :**రథసప్తమి సందర్భంగా విశాఖ శ్రీ శారదాపీఠంలో సూర్య భగవానుడిని ఆరాధిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠం వార్షిక మహోత్సవాల్లో రెండో రోజు శుక్రవారం రథసప్తమి పర్వదినం కావడంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. సూర్యానారాయణ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్య నమస్కారములతో పూజలు ప్రారంభమయ్యాయి. ఆదిత్య మిగతా 2లో

## కవ్వింపు చర్యలు మానుకోకుంటే తగిన బుద్ధి చెబుతాం

**నోరు భాష మారకపోతే కట్టడి చేస్తాం..**
**ఎమ్మెల్యే జోగారావు తీరుపై మండిపడ్డ బోనెల, జగదీష్, చిరంజీవులు..**

**పార్వతీపురం ఫిబ్రవరి 16 మేజర్‌న్యూస్:** అధికార పార్టీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేసిన అన్యాయాలను అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతర పార్టీ నాయకులను రెచ్చగొట్టే విధంగా కవ్వింపు చర్యలు మానుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బాధ్యతగల పదవిలో ఉంటూ చిల్లర వేషాలు మానుకోవాలని లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ అదే రీతిన సమాధానం చెప్పాల్సి వస్తుందని పార్వతీపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బోనెల విజయ్ చంద్ర మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు వేదిక నుండి సంయుక్తంగా హెచ్చరిక జారీ చేశారు. శుక్రవారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయా నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేష్టలను తీరును ఒంటెద్దు పోకడ వ్యవహారాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా బోనాల విజయ్ చంద్ర మాట్లాడుతూ జోగారావు నియోజకవర్గంలో ఒక అవనీతి రావుగా కబ్జాల రావుగా పేరు పొందాలని ఆయన అవినీతికి పరాకాష్ట చేరుకుందని ఆరోపించారు. నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా చేసినా చేస్తున్న అక్రమాలు భూకబ్జాలు అక్రమ వ్యాపారాలను నిలదీసి నిగ్గు తీసేందుకు తెలుగుదేశం పార్టీ తరఫున సిద్ధంగా ఉన్నామని కాదంటే ఎక్కడికి చర్చ కురమ్మన్నా వస్తామని సవాల్ విసిరారు. పార్టీ పరంగా ఏమైనా లోటుపాట్లు అవినీతి కార్యక్రమాలు ఉంటే బాహాటంగా చర్చించుకుందాం అని అలా కాదనిమిగతా 2లో

## జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు దాదాపు పూర్తి

**ఏసిఇఓకు వివరించిన జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున,**
**పోలీస్ కమిషనర్ డా. ఎ.రవిశంకర్**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్ :** జిల్లాలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబం ధించిన ఏర్పాట్లు దాదాపు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, పోలీస్ కమిషనర్ డా. ఎ.రవిశంకర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఎన్నికలకు సంబంధించి జిల్లాల్లో చేపట్టిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్.పిలతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సాయంత్రం సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, పోలీస్ కమిషనర్ డా. ఎ.రవిశంకర్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జాయింట్ పోలీస్ కమిషనర్ డా.ఫక్కీరప్ప కగినేల్లి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 1941 కేంద్రాల్లో ఫర్నిచర్, లైటింగ్, ర్యాంపులు, టాయిలెట్స్, తాగునీరు వంటి సదుపాయాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 6,7,8 ఫారాలు 51,982 రాగా వాటిలో కొన్ని పరిశీలించి ఆమోదించిన పిదప 38,295 ఫారాలు పెండింగ్ ఉన్నాయన్నారు. వీటిని వారంలోగా పరిష్కరిస్తామని తెలిపారు. పోలింగ్ మిగతా 2లో

## పలు అభివృద్ధి కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం కృష్ణ దాస్

**జలజీవన్ మిషన్ పథకంలో ఇంటింటికి కొళాయి- నూతన సచివాలయ భవనం ప్రారంభోత్సవ-నాడు**
**నేడు పథకంలో బాగంగా నిర్మాణం-వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్ భవనం ప్రారంభోత్సవ**
**- రైతు భరోసా కేంద్రం భవనం ప్రారంభోత్.వ**

**జలుమూరు ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్** :జలుమూరు మండలం లిరావిపాడు పంచాయతీ యాళ్ల పేటలి గ్రామంలో లిజలజీవన్ మిషన్ పథకం లో భాగంగా రూ. 8 లక్షల నిధులతో చేపట్టిన ఇంటింటికి కొళాయి,లింగాలవలసలి పంచా యతీ లిఉసిరికిజ్వాలలి గ్రామంలో లిజలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ. 8.60 లక్షల నిధులతో చేపట్టిన ఇంటింటికి కొళాయిలిఇంటింటికి కొళాయిలి పథకం, చల్లవానిపేటలి పంచాయతీ గ్రామంలో లిరూ. 25 లక్షల నిధులతోలి నిర్మాణం చేపట్టిన లినూతన సచివాలయ భవనంలి అలాగే లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోలి రూ. 50 లక్షల నిధులతో లినాడు నేడులి పథకం లో బాగంగా నిర్మాణం చేపట్టిన లితరగతి గదుల ప్రారంభోత్సవ,తలతరియలి పంచాయతీ గ్రామంలో లిరూ. 20.80 లక్షల నిధులతో చేపట్టిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్‌లి ప్రారంభోత్సవ,యలమంచిలిలి పంచాయతీ గ్రామంలో లిజలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ. 32 లక్షల నిధులతో చేపట్టిన ఇంటింటికి కొళాయిలి పథకం ప్రారంభోత్సవ, శ్రీముఖలింగం గ్రామంలో రూ. 5 లక్షల జిల్లా పరిషత్‌లి నిధులతో నిర్మాణం చేపట్టనున్న లిగ్రామ ముఖద్వారంలి పనులకు లిశంకుస్థాపన,లిమర్రివలసలి పంచాయతీ లిబైరాగి పేటలి గ్రామంలో లిజలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ. 8 లక్షల నిధులతో చేపట్టిన ఇంటింటికి కొళాయిలి పథకం ప్రారంభో త్సవ,పర్లాంలి పంచాయతీ గ్రామంలో లిరూ. 40 లక్షల నిధులతోలి నిర్మాణం చేపట్టిన లినూతన సచివాలయ భవనంలి, మరియు రూ. 21.80 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టిన లిరైతు భరోసా కేంద్రం, రూ.20.80 మిగతా 2లో



# విజయనగరంలో శంఖారావం సభ

(మొదటి పేజీ తరువాయి)

పిల్లి. నేను ఆ తాడేపల్లి వైపు ఎప్పుడు వెల్లినా మ్యావ్ మ్యావ్ అని వినబడుతుంది. అమరావతి రైతులకు అండగా నిలబడేందుకు ఒక సినీనిర్మాత రాజధాని ఫైల్స్ సినిమా తీస్తే విడుదలవ్వకుండా సీఎం విశ్వ ప్రయత్నాలు చేశాడు. ప్రజల్ని చూసినా... రైతులను చూసినా ఈ ముఖ్యమంత్రి భయపడతాడు. రాజధాని విషయంలో ఎన్ని యూటర్న్ లు తీసుకున్నాడు.? వాషింగ్టన్ కు ధీటుగా రాజధాని ఏర్పాటు చేస్తానని చెప్పాడు. కనీసం 30 వేల ఎకరాల్లో రాజధాని ఏర్పాటు చేయాలని సైకో జగన్ నాడు అసెంబ్లీలో చెప్పాడు. మనది 13 జిల్లాల చిన్నరాష్ట్రం...ఒక ప్రాంతానికి మరో ప్రాంతానికి మధ్య చిచ్చు పెట్టడం ఇష్టంలేక మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని చెప్పాడు. రాజధానిగా అమరావతిని స్వాగతిస్తున్నాని చెప్పాడు.అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులంటూ ఆట లాడుతున్నాడు. ఈ సందర్భంగా అందరూ ఆలోచించాలి. ఈ ఉత్తరాంధ్రలో ఒక్క ఇటుకైనా వేశాడా...ఒక్క పరిశ్రమైనా తెచ్చాడా...ఒక్క ఉద్యోగమైనా ఇచ్చాడా.?ఇప్పుడు జగన్ బాబాయి వైవీ సుబ్బారెడ్డి మళ్లీ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉండాలంటున్నారు.బిల్డప్ కోసం యాత్ర సినిమా తీస్తే అది వైసీపీకి అంతిమ యాత్ర అయింది. రాజధాని ఫైల్స్ సినిమాను అందరూ చూడాలి.సొంత భూమి అందరి కల. 3 పంటలు పండే భూమి చంద్రబాబు పిలుపు మేరకు రాష్ట్ర రాజధాని కోసం త్యాగం చేసి 35 వేల ఎకరాలు ఇచ్చారు. నాడు జగన్, పవన్, మోడీ కూడా అమరావతికి సంపూర్ణంగా మద్ధతిస్తున్నామని చెప్పాకే భూములిచ్చారు. కానీ జగన్ నేడు రైతుల త్యాగాలను అవమానిస్తున్నాడు.సైకో జగన్ ఒక మాట వాస్తవంగా చెప్పాడు. ఆయనకు స్టార్ క్యాంపెయినర్లు లేరట..జనమే స్టార్ క్యాంపెయినర్లంట. ఛాలెంజ్ చేస్తున్నా...ప్లేస్, టైం చెప్పండి. మీరు తీసుకొచ్చిన బూమ్ బూమ్ దుకాణాల వద్దకు వెళ్దాం..నీ పాలన ఎలా ఉందో మందుబాబులను అడుగుదాం..నువ్వు సిద్ధమా? మద్యం దుకాణాల వద్దకు వెళ్తే మందుబాబులు ఈ ప్రభుత్వాన్ని ఎన్ని బండబూతులు తిడతారో అర్థమవుతుంది. తెలుగింటి ఆడపడుచులు కూడా ఆలోచించాలి..సంపూర్ణ మద్య నిసేధం చేశాక ఓట్లు అడుగతానన్నాడు చేశాడా.. ఊరూరా, ఇంటింటికి బెల్టు షాపుల ద్వారా మద్యం సరఫరా చేస్తున్నాడు. టార్గెట్ ఇచ్చి మద్యం అమ్మిస్తున్నాడు. రెండో ఛాలెంజ్ చేస్తున్నా...మీరు ఎంచుకున్న ఇంటికే వెళ్దాం. 4 ఏళ్ల పది నెలల పాలనలో మీరు పెంచిన నిత్యావసర సరకుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, వేసిన పన్నుల గురించి అడుగుదాం. రాబోయే ఎన్నికల్లో ఆడబిడ్డలు మీకు షాక్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు.డీఎస్సీ అభ్యర్థులు నన్ను కలిశారు. ఒక్క డిఎస్సీ కూడా విడుదల చేయలేదు. నోటిఫికేషన్లు లేవు. ఈ సీఎం ఎప్పుడు దొరుకుతాడా అని యువత చూస్తున్నారు. పరదాలు కట్టుకోవడమే కాదు.. ఎక్కడికి వెళ్లినా రోడ్లపక్కన చెట్లను నరికేస్తున్నారు. జగన్ ను ప్రజలు తరిమేసేందుకు సిద్ధంగా ఉన్నారు.జగన్ ఒక అవినీతి స్టార్. ఆయన ఏ స్కీమ్ తెచ్చినా దాని వెనక కుంభకోణం ఉంటుంది. సెంటు స్థలాల పేరుతో రూ.7 వేల కోట్లు దొబ్బేశారు. చదును పేరుతో రూ.2 వేల కోట్లు నొక్కేశారు. టీడీపీ, జనసేన ప్రభుత్వం వచ్చాక తిన్నదంతా కక్కిస్తాం.జగన్ కు భయం పట్టుకుంది కలలో కూడా చంద్రబాబు కనబడుతున్నారు. అందుకే అర్ధరాత్రి పోలీసులను పంపి చంద్రబుబను అరెస్ట్ చేయించారు. స్కిల్ డెవలెప్మెంట్ కేసులో మొదట రూ.3 వేల కోట్ల అవినీతి అన్నారు. తర్వాత రూ.3 వందల కోట్లు, ఇప్పుడు రూ. 27 కోట్ల అవినీతి అంటున్నారు. చంద్రబాబును అరెస్టు చేసి అవినీతి మరక అంటించాలని చూశారు. చంద్రబాబును 53 రోజులు జైల్లో పెడితే ఆయన చేసిన మంచి పనులు బయటకు వచ్చాయి. ఆయనవల్ల తెలుగుజాతికి జరిగిన మేలు గుర్తుకు వచ్చింది.చంద్రబాబుది పోలవరం రేంజ్...జగన్ ది పిల్లకాలువ రేంజ్. చంద్రబాబును చూస్తే కియా గుర్తొస్తే...జగన్ ను చూస్తే కోడికత్తి గుర్తొస్తుంది. చంద్రబాబును చూస్తే పరిశ్రమలు గుర్తొస్తాయి...జగన్ చూస్తే బూమ్ బూమ్, ఆంధ్రాగోల్డ్ గుర్తొస్తాయి.చంద్రబాబు అంటే బ్రాండ్..జగన్ అంటే జైలు. చంద్రబాబు ముందు చూపున్న విజనరీ..జగన్ ది ప్రిజనరీ.జగన్ కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టారు. ఆయన వద్ద రెండు బటన్లు ఉంటాయి... బులుగు బటన్ నొక్కి రూ.10 వేస్తాడు..అదే క్షణం ఎర్రబటన్ నొక్కి రూ.100 లాగేస్తాడు. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు, ఆర్టీసీ ఛార్జీలు 3 సార్లు పెంచాడు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచాడు. ఆఖరికి పీల్చే గాలికి కూడా పన్ను వేస్తాడు ఈ సైకో. అన్న క్యాంటీన్, 6 లక్షల పెన్షన్లు, ఫీజు రీయింబర్స్ మెంట్, పండుగ కానుకలు, పెళ్లి కానుకలు కట్ చేశారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా 100 సంక్షేమ పథకాలు రద్దు చేశారు. ప్రజలు పడుతున్న కష్టాలు మేం నేరుగా చూశాం. అందుకే చంద్రబాబు, పవన్ కలిసి సూపర్-6 ప్రకటించారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చాక 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగాలు రావడం ఆలస్యమైతే నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తాం. యేటా డీఎస్సీతో పాటు, జాబ్ క్యాలండర్ విడుదల చేస్తాం. ఒక పద్దతి ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తాం. చదువుకునే ప్రతి విద్యార్థికి యేటా రూ.15 వేలు ఇవ్వబోతున్నాం. 18-59 ఏళు ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ.15 వందలు ఇస్తాం. యేడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వబోతున్నాం. మహిళలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించబోతున్నాం.అన్నదాత కార్యక్రమం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం కింద యేటా రూ.20 వేలు అందిస్తాం.ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్. మూడు రాజధానుల పేరుతో 3 ముక్కాలాట ఆడుతున్నాడు.ఉత్తరాంధ్రను మూడు కుటుంబాలకు జగన్ అప్పగించాడు. బొత్స సత్యానారయణ, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి ఉత్తరాంధ్రపై పడి పందికొక్కుల్లా మేస్తున్నారు. జగన్ కేసుల్లో నిందితుడు విజయసాయిరెడ్డి. అన్ని కేసుల్లో ఏ2...ఇతను అశోక్ గజపతిరాజును అవమానించాడు. మాన్సాస్ ట్రస్టు ద్వారా అనేక సేవలందించారు. దేశంలోనే అద్భుతమైన సేవలందిస్తున్న స్వచ్చంద సంస్థ మాన్సాస్ ట్రస్టు. దాన్ని బలవంతంగా లాక్కునేందుకు పిల్లిగడ్డం విజయసాయిరెడ్డి ప్రయత్నించాడు. ఈ వేదిక నుండి విజయసాయిరెడ్డికి చెబుతున్నా...మీరు చేసిన దానికి రెట్టింపు చేసి ఎందుకు అశోక్ జగపతిరాజుతో పెట్టుకున్నానా అని భయపడేలా చేస్తా. ఈ జిల్లాకు జగన్ 50 హామీలు ఇచ్చాడు. భోగాపురం విమానాశ్రయం, రామతీర్థం ప్రాజెక్టు, గోస్తాని-చంపావతి నదుల అనుసంధానం పూర్తి చేస్తానని చేయలేదు. రామభద్రాపురం - పెద్దగడ్డ ప్రాజెక్టు పూర్తి చేస్తానన్నాడు..పాలేరు నదిపై డ్యాం, స్వర్ణముఖి-చిత్తగడ్డపై బ్రిడ్జి నిర్మాణం చేస్తానని చేయలేదు. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తెస్తానని చెప్పి మాటతప్పాడు. పైగా ఉన్నపరిశ్రమలు కూడా పోయాయి.విజయనగరం జిల్లాను అభివృద్ధి చేసింది టీడీపీనే. రోడ్లు, తాగునీటి ప్రాజెక్టులు, పట్టణ పేదలకు టిడ్కో ఇళ్లు నిర్మించాం. నిరుపేద కుటుంబాలకు మాన్సాస్ ట్రస్టు అండగా నిలబడింది. మీసాల గీత, అశోక్ గజపతి రాజు గారు విజయనగరాన్ని అభివృద్ధి చేశారు.తాగునీటి సమస్యను పరిష్కరిచేందుకు గోస్తాని-చంపావతి నదుల నుండి నీళ్లు తీసుకొచ్చాం. డబుల్ రోడ్లు, ఫ్లై ఓవర్లు, బ్రిడ్జిలు నిర్మించాం. 30 పడకల మహారాజా ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా మార్చాం. ఇండోర్ స్టేడియం కట్టాం. కానీ మీరేం చేశారు..తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే వీరభద్రస్వామి అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా విజయనగరాన్ని మార్చారు. అవినీతిరాజు ఎవరు అంటే కోలగట్లను చూపిస్తారు. ప్రభుత్వ భూములు లాక్కుని పార్టీ కార్యాలయం కట్టుకున్నారు. సెంటు పట్టాలంటూ రూ.15 లక్షలకు ఎకరా కొని రూ.38 లక్షలకు ప్రభుత్వానికి అమ్మారు. 2 నెలల్లో మన ప్రభుత్వం వస్తుంది, తిన్నదంతా కక్కిస్తాం. కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టించాడు ఈ కోలగట్ల వీరభద్రస్వామి. అశోక్ గజపతిరాజుపై 3 కేసులు పెట్టించారు. ఆయన ఎప్పుడూ ఒకరిని కించపరిచి మాట్లాడే వ్యక్తి కాదు.ఇక్కడి ఎమ్మెల్యే కోలగట్ల, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ అనంతబాబు కలిసి విజయనగరాన్ని గంజాయికి అడ్డాగా మార్చారు. మహిళలు జాగ్రత్తగా ఉండాలి...కుటుంబాలను గంజాయి నాశనం చేస్తుంది. గంజాయి వల్ల లక్షల కుటుంబాలు నాశనం అయ్యాయి. టీడీపీ ప్రభుత్వం వచ్చాక గంజాయికి ఫుల్ స్టాప్ పెడతాం. గతంలో టీడీపీ ఎమ్మెల్యే... ప్రస్తుతం ఈ ఎమ్మెల్యే ఎలా పని చేస్తున్నారో మీరు చూస్తున్నారు.మన ప్రభుత్వం వచ్చాక పోలవరం పూర్తి చేస్తాం..గోదావరి నీళ్లను ఈ ప్రాంతానికి తీసుకొస్తాం. భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి చేసి స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తాం.ఈ ప్రాంతంలో క్యాన్సర్ వల్ల చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ఈ జిల్లాతో పాటు రాష్ట్రంలో కూడా క్యాన్సర్ ఆసుపత్రిని తీసుకొస్తాం. టీడీపీ బలం కార్యకర్తలు. నాయకులు పార్టీ మారి వెళ్లినా టీడీపీకి కార్యకర్తలు అండగా ఉన్నారు. దేశంలోనే కార్యకర్తల పార్టీ ఏదంటే అది టీడీపీనే. ఎన్టీఆర్ ఏ ముహూర్తంలో పార్టీ పెట్టారో కానీ పసుపు జండా చూస్తే నూతన ఉత్సాహం వస్తుంది. 2014లో కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేశాం. ప్రమాదంలో చనిపోతే రూ.2 లక్షలు ఆర్థిక సాయం అందించాం. ఇప్పటిదాకా రూ.100 కోట్లు కార్యకర్తలక ఖర్చుచేసి ఆదకున్నాం. చనిపోయిన వారి పిల్లను దత్తత తీసుకుని నాతల్లి భువనేశ్వరి చదివిస్తున్నారు.నాకు అన్నాచెల్లి లేరు..అక్కా తమ్ముడు లేరు..కానీ 60 లక్షల కార్యకర్తలమంది కుటుంబ సభ్యులను ఎన్టీఆర్ ఇచ్చారు. ఏ అధికారులు చట్టాన్ని ఉల్లంఘించారో, ఏ వైసీపీ నేతలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని మా కార్యకర్తలను ఇబ్బంది పెట్టారో వారందరి పేర్లు ఎర్రబుక్ ఉన్నాయి. వడ్డీతో సహా చెల్లిస్తాం. ఎర్రబుక్ చూస్తే సైకోలకు ఉచ్చపడుతున్నాయి. నన్ను అరెస్టు చేయాలని కోర్టుకు వెళ్లారు. ఎందుకు భయపడుతున్నారు? విజయనగరం నుండి చెబుతున్నా..నేను ఏనాడూ తప్పు చేయలేదు. నిజాయితీగా ఉండాలని మా తాత, మా నాన్నను చూసి నేర్చుకున్నా.నేను నీలా పరదాలు కటుకొని తిరగలేదు, దమ్ముగా ప్రజలమధ్య 3132 కి.మీ. లు ప్రజలమధ్య తిరిగా. ఎన్టీఆర్ దేవుడు..చంద్రబాబు రాముడు..లోకేష్ వైసీపీ కార్యకర్తలకు మూరు?డు. నేను ఎవర్నీ వదలిపెట్టను. పనికిమాలిన కేసులకు నేను భయపడను. భయం మా బయోడేటాలోనే లేదు.చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినప్పుడు నాకు ఫోన్ చేసిన మొదటి వ్యక్తి పవనన్న. నువ్వు ధైర్యంగా ఉండు, అండగా ఉంటానని చెప్పారు. రాష్ట్రానికి రావడానికి పవన్ విమానం బుక్ చేసుకుంటే రాకుండా అడ్డుకునేందుకు దాన్ని రద్దు చేశారు. రోడ్డు మార్గాన రాకుండా సరిహద్దుల్లో అడ్డుకున్నారు.టీడీపీ, జనసేన కార్యకర్తలకు పిలుపునిస్తున్నా..పేటియం కుక్కలు చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నాయి. అందరం కలిసి సైకోను తరిమికొడదాం.ఈ శంఖారావం సభ ద్వారా పిలుపునిస్తున్నా..ప్రజల్లోకి వెళ్లాలి. సూపర్-6 కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలి. కష్టపడి పని చేసిన వారిని గుర్తుంచుకునే బాధ్యత నేను తీసుకుంటాను. ప్రజల్లో తిరిగిన వాళ్లను వెతుక్కుంటూ వచ్చి పదవి ఇచ్చే బాధ్యత నాది.సీనియర్లను గౌరవిస్తా...యువతను ప్రోత్సహిస్తా..పని చేసేవాళ్లను గుర్తిస్

# ఘనంగా రథసప్తమి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పాలకమండలి సభ్యులు ప ట్టు వస్త్రాలు అర్పించారు.స్వామి వారి నిజరూప దర్శనాన్ని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, బెల్లాన చంద్రశేఖర్, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, పాలవలసవిక్రాంత్, శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్, విశ్వాసరాయి కళావతి, కంబాల జోగులు, తెలంగాణ రాష్ట్రం ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా, జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక స్వామి వారిని దర్శించుకున్నారు. రథసప్తమి ప్రత్యేక అధికారి విజయ్ కుమార్ పట్టువస్త్రాలు సమర్పించారు. కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి కుటుంబ సభ్యులు, బాలల హక్కుల కమిషన్ మెంబర్ గొండు సీతారాం, ఆహార సలహా మండలి సభ్యులు కాంతారావు, చోడవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, కాపు కార్పొరేషన్ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్ కుటుంబ సభ్యులతో, కళింగ వైశ్య కార్పొరేషన్ అధ్యక్షులు అందవరపు సూరిబాబు, కాళింగ కార్పొరేషన్ అధ్యక్షులు పేడాడ తిలక్ కుటుంబ సభ్యులు, ఆర్.డి.ఓ, సి.హెచ్ రంగయ్య, సహాయ కమిషనర్ డి.వి.వి.ప్రసాద్ పట్నాయక్, తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు దాదాపు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

అధికారుల్లో 120 శాతం సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. పోలీస్ కమిషనర్ డా. ఎ.రవిశంకర్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో కలిసి అవసరమైన వాహనాలు,ఇతరత్రా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారులు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ఈఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# శారదాపీఠంలో సూర్యారాధన ఘనంగా రథ సప్తమి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

హృదయం, త్రిచ సహిత అరుణ పారాయణ చేసారు. పండితోత్తముల పర్యవేక్షణలో వైదిక ఆచారాలను అనుసరిస్తూ సూర్యారాధన చేసారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు ఆదిత్యుని ప్రార్థించారు. మరోపక్క వార్షికోత్సవాల్లో భాగంగా చేపట్టిన రాజశ్యామల యాగం రెండో రోజూ కొనసాగింది. లక్ష మూల మంత్రాలతో రాజస మంత్రాన్ని పఠిస్తూ పండితులు హవనం చేసారు. భక్త బృందాలు, భజన మండళ్ళ ఆధ్వర్యంలో సౌభాగ్యప్రదమైన లలితా సహస్రనామ పారాయణ జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, నెడ్క్యాప్ ఛైర్మన్ కేకే రాజు తదితరులు పీఠం వార్షికోత్సవాల్లో పాల్గొన్నారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాముల ఆశీస్సులు అందుకున్నారు.

నేడు టీటీడీచే శ్రీనివాస కళ్యాణం

విశాఖ శ్రీ శారదాపీఠం వార్షికోత్సవాలు వేదికగా చేపట్టిన విశిష్ట కళ్యాణోత్సవాలలో 17వ తేదీ శనివారం శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం పండితులే స్వయంగా హాజరై శ్రీవారి కళ్యాణం జరుపుతారు. సాయంత్రం ఆరు గంటలకు ఈ కళ్యాణోత్సవం ఉంటుంది. శ్రీవారి భక్తులు కళ్యాణోత్సవంలో పాల్గొని వేంటేశ్వర స్వామి అనుగ్రహం పొందాల్సిందిగా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి విష్ణు సహస్రనామ పారాయణ ఉంటుందని భజన మండళ్ళు ఇందులో పాల్గొనవచ్చని తెలిపారు.

# కవ్వింపు చర్యలు మానుకోకుంటే తగిన బుద్ధి చెబుతాం

(మొదటి పేజీ తరువాయి)

ఓటమి భయంతో ప్రెస్టేషన్లోకి వెళ్లిన జోగారావు వ్యక్తిగత కుటుంబ పరమైన విమర్శలకు పూనుకుంటే తమ వద్ద కూడా ఎన్నో అవకాశాలు ఉన్నాయని ప్రజాక్షేత్రంలో నిలదీసి నిగ్గదీసి బయట పెడతామని హెచ్చరించారు. బాధ్యతగల ఎమ్మెల్యే నోటిని అదుపులో పెట్టుకోవాలని నియోజకవర్గ ప్రజలు విపక్ష నాయకులు తన తాబేదారులు కాదని నోరు జారితే ఇకమీదట ప్రమాదాన్ని కొని తెచ్చుకోవాల్సిన అవసరం గుర్తించాలని బాధ్యతగా మాట్లాడితే తన భవిష్యత్తుకే మంచిదని ప్రజల్లో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నూకల చెల్లయని గత ఐదేళ్లుగా చేపడుతున్న నిరంకుశ ధోరణి ప్రజా వ్యతిరేక విధానాలు మరింత ముఖ్యంగా ఎమ్మెల్యే మానసిక స్థితి స్థిమితపడేలా వైద్య పరీక్షలు చేయించాలని హితవుపలికారు. వ్యక్తిగతంగా పోతే ఎన్నో లోకల్ ఎమ్మెల్యేలు ఉన్నాయని చివరికి ఎస్సార్ షాపింగ్ మాల్ మహిళపై అసభ్య విధానాలను బయటకు తీయాల్సి వస్తుందని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన వెంటనే ఎమ్మెల్యే జోగారావు తన అనుచరుల ఆగడాలు అక్రమాలపై జ్యుడీషియల్ విచారణ చేపట్టనున్నట్లు ఇప్పటికే తమ పార్టీ నేత లోకేష్ కొనసాగిస్తున్న రెడ్ బుక్కులో నియోజకవర్గం నుండి జోగారావు పేరు ప్రముఖంగా ఉందన్న విషయాన్ని గుర్తు చేస్తూ నాయకుల తీరు మారకపోతే ప్రజలు ఏమారుచుతారని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ మాట్లాడుతూ బాధ్యతగల పదవిలో ఉండి బాధ్యతారహితంగా ఎమ్మెల్యే జోగారావు ప్రవర్తించడం విచారకరమని తన ఇల్లు తనకున్న వ్యవసాయ భూములు ఇతరత్రా ఆస్తులపై లేనిపోని నింద ఆరోపణలు చేయడం తగదని అధికారంలో ఉన్న మీరు అక్రమాస్తులపై మీకు నచ్చిన చర్యలు చేపట్టి నిరూపించుకోవాలని అందుకు తాము సిద్ధంగా ఉన్నామని అలా కాదని వ్యంగ్యాస్త్రాలు సంధిస్తే దీటుగా సమాధానం చెబుతామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జోగారావుకు లోకేషన్ విమర్శించే స్థాయి లేదని నియోజకవర్గంలో తన అనుచరుల మెప్పు కోసం గుర్తింపు కోసం స్థాయికి మించి ఆరోపణలు చేయడం తర్వాత నవ్వులు పాలు కావడం జోగారావుకు పరిపాటిగా మారిందని ఎద్దేవా చేశారు.ప్రశ్నిస్తే అరాచక ముకలతో దాడి చేస్తారా.. అధికారంలో ఉన్న ఎమ్మెల్యే జోగారావు తన అనుచరులతో పార్టీ కార్యకర్తలతో అర్ధరాత్రి వేళ తన ఇంటిపై భౌతిక దాడులకు తెగబడటం ఆ పార్టీ నీచ సంస్కృతికి అరాచక విధానాలకు అద్దం పడుతుందని వాస్తవాలపై ప్రశ్నిస్తే జోగారావు తన సహచరులతో పార్టీ కార్యకర్తలతో ఇళ్లపై దాడులకు తెగబడటం విచారకరమని మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ కోరాడ నారాయణరావు ఆక్షేపించారు. నిజంగా తెలుగుదేశం పార్టీ లేవనెత్తిన ఆరోపణలు అంశాలపై చేతనైతే కాదని నిరూపించుకోవాలి తప్ప కవ్వింపు చర్యలకు భౌతిక దాడులకు తెగబడటం రాజకీయ పార్టీల సంస్కృతి కాదని తనను ఎలాగైనా తోట ముట్టించేందుకు అధికార వైకాపా ఎమ్మెల్యే నేతృత్వంలో ప్రణాళిక రచిస్తుందని గతంలో కూడా సాక్షాత్తు పురపాలక కార్యాలయంలో ఆ పార్టీ కార్యకర్తలు తెగబడటం అందరికీ తెలిసిందేనని గురువారం అర్ధరాత్రి అదే పరిస్థితిని ఇప్పటికైనా నీచ సంస్కృతికి దాడుల విధానానికి అధికార తెదేపా స్వస్తిపరకాలని రాబోయే రోజుల్లో తనకు ఏ ప్రాణాలను జరిగిన ఎమ్మెల్యే జోగారావు అధికార వైసిపి పార్టీ అన్నారు. తాను మాత్రం చివరి వరకు నిజాన్ని గెలిపించడానికి న్యాయం నలుమూలల ఉండటానికి తన వంతు కృషి చేస్తానని అందుకు పార్టీ పరంగా తనకు మద్దతు అందుతున్న దానికి కృతజ్ఞతలు తెలిపారు.తనకు ప్రాణహాని వైకాపాతోనే ఉంటుంది.. గొట్టాపు వెంకట్ నాయుడు.. ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఇటీవల రెండు రోజుల్లో చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో శుక్రవారం ఉదయం నేరుగా తనకి ఫోన్ చేసి తీరు మారకపోతే మా చేతలు మారుతాయని ఒళ్ళు దగ్గర పెట్టుకుని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తూ ఫోన్ చేసి బెదిరించాలని తెదేపా సీనియర్ నాయకుడు గొట్టాపు వెంకట్ నాయుడు సభాముఖంగా విలేకరుల ఎదుట వాపోయారు. ఈ పరంగా తాను ఒంటరిగా కుటుంబ పరంగా తన గ్రామంలో నుండి రాకపోకలు సాగిస్తుంటానని ఎప్పుడు ఎక్కడ తనపై దాడులు జరిగి ప్రాణహాని పలుకుతుందో అన్న భయం ఎమ్మెల్యే ఫోన్ తో ఉందని ఎప్పుడు ఎక్కడ ఏమి జరిగినా అందుకు బాధ్యత ఎమ్మెల్యే వహించాలని ఇటువంటి రాజకీయ కక్ష తీరులను ఎమ్మెల్యే మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మజివెంకటేష్, బార్నాల సీతారాం, భువన్ చంద్రమౌళి, నాయకులు పెద్దలు పాల్గొన్నా

# బిగ్ ఫైట్..!

(మొదటి పేజీ తరువాయి)

ఉంటూ ఇటీవలే జనసేనలో చేరిన వంశీ.. ఎంపీనిని టార్గెట్ చేసి విశాఖ రాజకీయాల్ని కేక పెట్టించారు. తన ప్రతిష్టకు భంగం కలిగించారంటూ ఎమ్మెల్సీ వంశీపై పోలీస్‌స్టేషన్‌లో ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ జనసేన నేత వంశీకృష్ణపై ఫిర్యాదు చేసి కేసు పెట్టించారు. అంతటితో ఆగలేదు.. మీడియా సమావేశం ఏర్పాటు చేసి తన వర్గ కార్పొరేటర్లను చుట్టూ ఏర్పాటు చేసుకుని వంశీకృష్ణను ఏకిపారేశారు. నేనేదో అక్రమాలు చేశానంటున్నారు.. వాళ్ల ప్రభుత్వం వస్తే ఏదో పీకుతామంటున్నారు అంటూ వెంట్రుక భాష తో ఎంపీ రెచ్చిపోయారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినా.. విజయసాయిరెడ్డి దయతో కార్పొరేటర్ అయ్యాడు.. చెక్‌బౌన్స్ కేసులు, ఆస్తుల అటాచ్‌మెంట్లు ఉన్నాయి.. అంటూ వంశీ గురించి ఫ్లాష్‌బ్యాక్ తవ్వారు. నువ్వేంది నా అంతు చూసేది అంటూ ఏకిపారేసారు.

ఇదీ బ్యాక్ గ్రౌండ్ ..

వంశీ, ఎంవీవీ.. ఇద్దరూ ఇద్దరే. ఇద్దరిదీ విశాఖ రాజకీయాల్లో పెద్ద బ్యాక్ గ్రౌండే. ఇద్దరూ వ్యాపారాలుగాఉంటూనే రాజకీయాల్లోకి వచ్చారు. షిప్పింగ్ బిజినెస్ చేస్తూ 2009లోనే ప్రజారాజ్యం తరఫున పాలిటిక్స్ మొదలుపెట్టి, 2012లో వైసీపీలో చేరి వైజాగ్ ఈస్ట్ నుంచి పోటీ చేసి ఓ వంశీకృష్ణ శ్రీనివాస్ ఓడిపోయారు. మళ్లీ పోటీ చేసి వెలగపూడి మీద ఎలాగైనా గెలవాలని పట్టుమీదున్నారు. కానీ.. 2019లో తనకు టికెట్ రాకుండా ఎంవీవీ అడ్డుకున్నారన్నది వంశీ ఆరోపణ. టీడీపీ నేత కళా వెంకట్రావుతో గొడవ కారణంగా, జైలుకెళ్లి పరాభవంపాలై, కసికొద్దీ వైసీపీలో చేరి విశాఖ నుంచి ఎంపీగా గెలిచిన నేపథ్యం ఎంవీవీ సత్యనారాయణది. రాజకీయాల్లోకి లేటుగా వచ్చినా తానే గ్రేట్ అనేది ఎంపీ ఎవీవీ వాదన. అంతకుముందు పదేళ్లనుంచి పాలిటిక్స్‌లో ఉన్న వంశీ.. 2021లో జీవీఎంసీ ఎలక్షన్స్‌లో కార్పొరేటర్‌గా గెలిచి మేయర్ పదవిని ఆశించారు. కానీ.. ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ఆ విధంగా బ్యాలెన్స్ చేసింది వైసీపీ అధిష్ఠానం. కట్‌చేస్తే.. ఇప్పుడు 2024 ఎన్నికలు. విశాఖ ఈస్ట్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలన్న సంకల్పంతో హైకమాండ్ ఆదేశాల మేరకు ఇన్‌చార్జ్‌గా ఎంవీవీ ఉన్నారు. ఎప్పటినుంచో విశాఖ ఈస్ట్‌నే తన అడ్డాగా భావిస్తున్న వంశీకి.. ఎంవీవీ ఎంట్రీ సహజంగానే బాధించింది. అందుకే.. వైసీపీలో ఇమడలేనంటూ వెళ్లి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. విశాఖ ఈస్ట్ నుంచి ఎంవీవీ ఎట్టిపరిస్థితుల్లోనూ గెలవకూడదన్నది వంశీ టార్గెట్. పొత్తు రాజకీయాల్లో భాగంగా.. పదిహేనేళ్లుగా భీకరమైన శత్రుత్వం ఉన్న వెలగపూడి, వంశీ ఇప్పుడు ఒక్కటయ్యారు. ఇద్దరూ కలిసే ప్రెస్‌మీట్ పెట్టడం.. విశాఖ రాజకీయాల్లో ఒక సంచలనం. ఆ సంచలనం నుంచి పుట్టిన మరో సంచలనమే%ొా% వంశీ వర్సెస్ ఎంవీవీ వ్యవహారం ఎక్కడ వెళుతుంది.. ఏం జరుగుతుందో చూడాల్సిందే..

# పలు అభివృద్ధి కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం కృష్ణ దాస్

(మొదటి పేజీ తరువాయి)

లక్షల నిధులతో నిర్మాణం చేపట్టిన లివైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్‌లి ప్రారంభోత్సవ,అందవరంలి పంచాయతీ గ్రామంలో లిరూ. 40 లక్షల నిధులతోలి నిర్మాణం చేపట్టిన లినూతన సచివాలయ భవనంలి, మరియు రూ. 21.80 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టిన లిరైతు భరోసా కేంద్రం,లి మరియు రూ.20.80 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టిన లివైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్‌లి ప్రారంభోత్సవ,లిఅల్లాడలి పంచాయతీ గ్రామంలో లిరూ. 40 లక్షల నిధులతోలి నిర్మాణం చేపట్టిన లినూతన సచివాలయ భవనంలి ప్రారంభోత్సవ,గొటివాడలి పంచాయతీ లిమహమ్మద్ పురంలి గ్రామంలో లిజలజీవన్ మిషన్‌లి పథకంలో భాగంగా రూ. 21.30 లక్షల నిధులతో చేపట్టిన లిఇంటింటికి కొళాయిలి పథకం, అలాగే లిఅక్కివలసలి గ్రామంలో రూ. 15 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టిన లిఇంటింటికి కొళాయిలి పథకం ప్రారంభోత్సవ,హుస్సేన్ పురంలి పంచాయతీ బావాజీపేటలి గ్రామంలో లిజలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ. 16 లక్షల నిధులతో చేపట్టిన ఇంటింటికి కొళాయిలి పథకం ప్రారంభోత్సవ, ఈ కార్యక్రమనికి డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, మండల ప్రత్యేక ఆహ్వానితులు పైడి విఠల్, జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్ తర్ర జీవరత్నం, మూకళ్ల సత్యం తోపాటు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , సర్పంచ్ బోర సింహాచలం, కన్నయ్య మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, పిఎసిఎస్ చైర్మన్లు పాగోటి రాజప్పలనాయుడు, మండల ప్రత్యేక ఆహ్వానితులు పైడి విఠల్,ధర్మాన జగన్, క్కా లక్ష్మణరావు, దాము మన్మధరావు, వాన గోవిందరావు, సర్పంచ్ చల్ల షణ్ముఖ రావు, ఎంపిటిసి ప్రతినిధి వాన నాగేష్ ,పో న్నాన విజయ్, జుత్తు నేతాజీ, కోన దాము,మూకళ్ల సత్యం,బుక్కా లక్ష్మణరావు, తోపాటు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర విధానాలు.

శ్రీకాకుళం ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్):కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలను ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి తాండ్ర.అరుణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.చంద్రరావు, పి.పోలారావు,కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.ప్రసాదరావు హెచ్చరించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపులో భాగంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ లో భాగంగా శుక్రవారం సిఐటియు, రైతుకూలీ సంఘం,ఉద్యోగ,కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏడు రోడ్ల జంక్షన్ నుండి సూర్యమహల్ జంక్షన్ బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఢిల్లీలో రైతాంగం చేసిన పోరాటం సందర్భంగా 2014లో స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర చెల్లిస్తామన్న హామీని బిజెపి ప్రభుత్వం నిలబెట్టుకోలేదని విమర్శించారు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర మొత్తం ఉత్పత్తి ఖర్చులు మరియు కుటుంబ శ్రమ విలువ పైన 50 శాతం ఉండేలా చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకురావాలని అన్ని బ్యాంకింగ్ సంస్థల నుండి ఒకేసారి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు విద్యుత్తు సవరణ చట్టం ద్వారా విద్యుత్ రంగ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, మూడు రైతు చట్టాల రద్దు సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సుదీర్ఘకాలంగా సంయుక్త కిసాన్ మోర్చా చేస్తున్న డిమాండ్లను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ప్రజలపై భారాలు వేస్తుందని విమర్శించారు. మరోవైపు మతతత్వ విధానాలను అవలంబిస్తూ మత వైషమ్యాలు రెచ్చగొడుతుందని ప్రజల మధ్య చీలికలు తెస్తుందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికొచ్చి 10 సంవత్సరాలు అయినా రైతాంగ, కార్మికవర్గ, ప్రజల సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు.బిజెపి నరేంద్రమోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్టస్థాయికి చేరాయని కార్పొరేట్లకు లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు కనీవినీ ఎరుగని రీతిలో పెరిగాయని అన్నారు. పెట్రోలు ఉత్పత్తులపై కేంద్రప్రభుత్వం పన్నుల వాటాను 243 శాతానికి పెంచిందని, స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటను మర్చిపోయారని మోడీ విధానాల వల్ల మధ్య తరగతి ప్రజల జీవితాలు అతుకుల బతుకులుగా మారాయని అన్నారు.అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చిందని, కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందిని అన్నారు. సమ్మె హక్కును కాలరాస్తున్నదని, పిఎఫ్, ఇఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నదని తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తేవాలని ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. కనీస వేతనం నెలకు రూ.26,000/-లు ఇవ్వాలని, ఇపిఎస్ పెన్షన్ నెలకు రూ.10,000/-లకు కృషి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదని, కూలీలకు జీవనాధారంగా ఉన్న ఈ పథకానికి బడ్జెట్ తగ్గించారని అన్నారు. దళితులు, గిరిజనులు, బలహీనవర్గాల ప్రజల కోసం 40 సంవత్సరావల నుండి కొనసాగుతున్న స్కీమ్లను బలోపేతం చేయడం లేదని, దేశంలో సుమారు కోటి మంది పనిచేస్తున్న కేంద్ర స్కీములకు ప్రభుత్వం ని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, రైతు సంఘం, బిఎస్ఎన్ఎల్, పోస్టల్, నాగార్జున అగ్రికం, పెన్షనర్స్, భవనం, కళాసీ,జన విజ్ఞాన వేదిక, మెడికల్ రిప్స్, ప్రజా సంఘాల నాయకులు డి.కృష్ణారావు, ఎన్.గణపతిరావు, ఎం.గోవర్ధనరావు, ఎల్.వరదరాజు, వై.గోపాలుడు, కే.సూరయ్య,కే.అప్పారావు,డి.పార్వతీశం, ఎం.ఆదినారాయణమూర్తి, డివిటి.రాజు, పి.వెంకట్రావు,ఏ.సత్యనారాయణ, టి.నంధోడు,సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు

# భారత్ బంద్‌తో ఎరుపెక్కిన వీర బొబ్బిలి

(మొదటి పేజీ తరువాయి)

చేసుకున్న అన్ని రకాల ఒప్పందాలను రద్దు చేయాలని, అన్ని పంటలకు సమగ్ర ఉత్పత్తి ఖర్చుకు 50 శాతాన్ని కలిపి కనీస మద్దతు ధరలు లభించేలా చట్టం చేయాలని, కౌలు రైతులతో సహా రైతుల రుణాలన్నింటినీ మాఫీ చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించి అమలు చేయాలని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను నిలుపు చేయాలని, కృష్ణ గోదావరి బేసన్లో ఉత్పత్తి అవుతున్న సహజవాయువులో ఆంధ్రప్రదేశ్ కు న్యాయమైన వాటా ఇవ్వాలని, విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించాలని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలన్నింటిని పునరుజ్జీవింప చేయాలని, నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని, అధిక పన్నుల భారాలను తగ్గించాలని నినదించారు.ర్యాలీ అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, పట్టణ కళాసి సంఘం కార్యదర్శి అయిన దంతులూరి వర్మ మాట్లాడుతూ భారత పాలకులు గత వందేళ్ళ కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను సదుపాయాలను రద్దు చేస్తున్నారని పని భారాన్ని పెంచుతున్నారని కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలు తీసుకువచ్చారని అన్నారు. రైతులను, వ్యవసాయదారులను భూమి నుండి, స్వయం వ్యవసాయం నుండి బయటకు గెంటివేసి మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పరం చేయబోతున్నారని విమర్శించారు. ప్రజలను కులాలుగా మతాలుగా చీల్చి అధికారంలోకి వచ్చిన పాలకులు దేశాన్ని విదేశీ బహుళ జాతి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమానికి కళాసి సంఘం నాయకులు భోగాది అప్పలస్వామి, వై. అప్పారావు, పి. అప్పారావు, రామకృష్ణ రైతు కూలీ సంఘం నాయకులు-రాజు, రైతు సంఘం నాయకులు -గోపాల్, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు -లక్ష్మణరావు, ఐఎఫ్టీయు నాయకులు -రామ్మూర్తి, ఎస్ఎఫ్ఐ నాయకులు -మనీ,పి డి ఎస్ ఓ నాయకులు -సోమేష్ తదితరులు పాల్గొన్నారు. రైతులు కార్మికులు ఆద్యంతం నినాదాలతో హోరెత్తించారు.

# సేవలకు"సేవారత్న"తో సత్కారం



గరుగుబిల్లి, ఫిబ్రవరి16, మేజర్ న్యూస్: సంక్షేమ పథకాలు తో పాటు ఇతర అభివృద్ధి కార్య క్రమాల అమల్లో ఎటువంటి పక్షపాతము, అవినీతికి తావు లేకుండా క్షేత్రస్థాయిలో విశేష సేవలం దిస్తున్న వాలంటీర్ల సేవలు మరువ లేనివని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరశర్ల బాపూజీ నాయుడులు అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామము నుండి శుక్రవారం మండలానికి సంబంధించి వాలంటీర్లకు వందనం కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సేవా రత్న, సేవామిత్రలకు ఎంపికైన వారికి ఘనంగా సత్కరించారు.ఈ సంద ర్భంగా మరుపెంట పంచాయతీ పరిధిలోని వాలంటీర్ గా పనిచేస్తూ సేవారత్నకు ఎంపికైన ఒడ భారతిని ఎంపీపీ రామారావు, జడ్పీ వైస్ చైర్మన్ తో పాటు బాపూజీ నాయుడుతో పాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్య నారాయణ, ఎంపీడీవో కార్యాలయం ఏవో నాలి అర్జు నరావులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్ర మంలో ఈఓపి ఆర్డిఎల్ గోపాలరావు, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోను చంద్ర శేఖరరావు (చంద్ర), బోను అచ్యుతరావు, బోను శంకరరావు, గ్రామపంచాయతీ కార్య దర్శులు తిరుపతి భాస్క రరావు,కేతిరెడ్డి భార్గవరావు, గంట జనార్ధనరావు, రెడ్డి కుంతి, తదితరులు పాల్గొన్నా రు

# సొంత పార్టీ వారే వైసీపీని ఇంటికి పంపించడం ఖాయం

### , జనసేన నేతలు ఎద్దేవా
### - 20న మాడుగులలో లోకేష్ శంఖారావం సభ విజయవంతం చేయాలని పిలుపు




దేవరాపల్లి, ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ : 2024 సార్వత్రిక ఎన్నికల్లో సొంత పార్టీ నాయకులు వైసిపిని ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని మాడుగుల టిడిపి ఇన్చార్జి పివిజి కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, జనసేన మాడుగుల ఇన్చార్జి రాయపు రెడ్డి కృష్ణ అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా రామానాయుడు చేపట్టిన పాదయాత్ర మూడో రోజుకు చేరుకుంది. శుక్రవారం ఎన్.గజపతినగరం, వడ్రపాలెం మీదుగా ఎం.అలమండ పెదనందిపల్లి గ్రామాలలో నిర్వహించిన పాదయాత్రలో ప్రజా సమస్యలను తెలుసుకొని, అందరినీ ఆప్యాయంగా పలకరించి ఉత్సాహంగా ముందుకు కదిలారు. ఆయా గ్రామాలలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగజీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పెదనందిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన టిడిపి శ్రేణుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. టిడిపి,జనసేన నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా పని చేసి మాడుగుల కోటలో విజయ దుందుభి మోగించాలన్నారు. వైసీపీకి పట్టిన వైరస్ వదిలించుకోవాలంటే టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి గెలిచి తీరాలన్నారు. రాష్ట్రంలో దందా, దోపిడి, అరాచకంతో పట్టిపీడించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, కార్యదర్శి శెరఖాన సూర్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు ఎల్లేటి కరుణాకరరావు, పోతల పాత్రునాయుడు, జనసేన మండల అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, కర్రి నాయుడు, సోమిరెడ్డి గోవింద, పూడి సత్యారావు, కొలుప్రోలు రామలింగస్వామి, మాజీ సర్పంచ్ కొలుప్రోలు దేములమ్మ, దొగ్గ నాయుడు, జూరెడ్డి రాము, చీడికాడ మండల పార్టీ అధ్యక్షుడు పోతల చిన్నంనాయుడు, గంధం జగ్గారావు (జగన్), తదితర పార్టీ నేతలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

20న మాడుగులలో లోకేష్ శంఖారావం సభ

ఈనెల 20న మాడుగులలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జయహెూ శంఖారావం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాడుగుల టిడిపి ఇన్చార్జి పి వి జి కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, మాడుగుల జనసేన ఇన్చార్జి రాయపురెడ్డి కృష్ణ తెలిపారు. మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కె. కోటపాడు మండలం గుండుపాలెంలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు తలపెట్టిన రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విధంగా ఈనెల 20న మాడుగులలో ఉదయం 10 గంటలకు జరిగే జయహెూ శంఖారావాన్ని విజయవంతం చేయాలని టిడిపి జనసేన పార్టీ శ్రేణులను వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. శంఖారావం కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక ఏర్పాట్లు జరుగుతున్నాయని వారు తెలిపారు

## 28 అంగన్వాడీ పోస్టులకు మౌఖిక పరీక్ష



పాడేరు,ఫిబ్రవరి 16, మేజర్న్యూస్ :జిల్లాలో ఖాళీగా ఉన్న 32 అంగన్వాడి పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించగా 28 దరఖాస్తులు మాత్రమె అందాయని వారికి శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కమిటీ సమావేశమై మౌఖిక పరీక్ష నిర్వహించడం జరిగిందని పాడేరు సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి తెలిపారు. బుధవారం సబ్ కలెక్టర్ తన చాంబర్ లో 28 అంగన్వాడి పోస్టులకు మౌఖిక పరీక్ష నిర్వహి0చగి కలెక్టర్ ఆమోదం కోసం పంపినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆరు అంగన్వాడి వర్కర్స్ కోసం నోటిఫికేషన్ జారీ చేయగా ఐదుగురు మాత్రమె దరఖాస్తు చేసారని, 18 అంగన్వాడి హేల్పెర్స్ ఖాళీలకు గాను 15 మంది, 8 మినీ అంగన్వాడి వర్కర్స్ కు గాను ఎనిమిది మంది దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. వారందరికీ మౌఖిక పరీక్ష నిర్వహించామన్నారు. కాగా ఒక అంగన్వాడి వర్కర్, మూడు హేల్పర్ల పోస్టులకు దరఖాస్తులు రాలేదని, వాటే భర్తీకి తిరిగి నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ మౌఖిక పరీక్షలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. సూర్యలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తరుపున ద. మోహన్ సాయిరెడ్డి, ఆయా ప్రాజెక్టుల సిడిపిఓలు పాల్గొన్నారు.

## సూర్యనారాయణ మూర్తిని దర్శించుకున్న ఎంపి సత్యవతి



అనకాపల్లి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్: రథసప్తమి సందర్భంగా అనకాపల్లిలో గల రాజుపాలెం శ్రీ సూర్యనారాయణమూర్తి, సుంకరమెట్ట సూర్యనారాయణ మూర్తి స్వామి వారి దేవాలయాలను దర్శించుకున్న అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ, డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు. ఈ సందర్భంగా ఎంపీ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి వారిచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ దంపతులను శాలువాతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజుపాలెం ఆలయ కమిటీ సభ్యులు కొణతాల బాబూరావు, కోటేశ్వరరావు, సుంకరమెట్ట ఆలయ కమిటీ చైర్మన్ కె ఎమ్ నాయుడు, రాష్ట్ర వైద్య విభాగం కార్యదర్శి బొడ్డేడ లక్ష్మీ నరసింహారావు, దాడి నారాయణ రావు, ఆలయ ఈఓ కీర్తి ఆదినారాయణ, వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరాన్ని జయించిన గిరిజన విద్యార్థి

పాడేరు, ఫిబ్రవరి 16, మేజర్న్యూస్ :ప్రమాదకరమైన డెంగ్యూ జ్వరాన్ని గిరిజన విద్యార్థి జయించాడు. అధికారుల చొరవ మెరుగైన వైద్య సేవల అందడంతో డెంగ్యూ జ్వరం తగ్గి ఆరోగ్యంగా పాఠశాలకు చేరుకున్నారు. కొయ్యూరు మండలం మఠంభీమవరం గ్రామానికి చెందిన జర్తా పెంటయ్య కుమారుడు జర్తా చిరంజీవి చింతపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల-1, లో 10వ తరగతి చదువుతున్నారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థి చిరంజీవి నీరసంగా ఉన్నాడని గమనించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. రామ రాజు పడాల్, వార్డెన్ ఎన్. సాంబ శివరావు చిరంజీవిని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తీసుకుని వెళ్లి వైద్యం అందించారు. అయినా జ్వరం అదుపులోకి రాకపోగా మరింత నీరసించి పోవడాన్ని గమనించి వైద్యుల సూచనల మేరకు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందించారు. ఆసుపత్రిలో రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి డెంగ్యూ జ్వరం నిర్ధారించారు. ప్లేట్లెట్స్ పడిపోతున్నాయని బిపి తగ్గిపోతుందని అక్కడ వైద్యాధికారులు విశాఖ పట్నం కెజిహెచ్ కు రిఫర్ చేసారు. వెంటనే ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామరాజు పడాల్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడి ఏ పిఓ వి. అభిషేక్ దృష్టికి తీసుకుని వచ్చి అంబులెన్సు ఏర్పాటు చేయాలని కోరగా స్పందించిన అధికారులు వెంటనే అంబులెన్సును సమకూర్చి విశాఖ పట్నం తరలించి ఈనెల 9వ తేదీన కెజిహెచ్లో చేర్పించారు. మెరుగైన వైద్య సేవలు అందించా కెజిహెచ్ వైద్యులను ఆదేశించారు. అక్కడ వైద్యాధికారులు అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి డెంగ్యూ జ్వరంగా గుర్తించి నాణ్యమైన వైద్యసేవలు అందించి డెంగ్యూ జ్వరాన్ని అదుపు చేసి విద్యార్థి పూర్తిగా కోలుకున్నాక శుక్రవారం ( తేది 16.2.24న) కెజిహెచ్ నుండి

డిశ్చార్చి చేసారు.

ఆరోగ్యపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఐ. కొండల రావు విద్యార్థి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ రాజు పడాల్, వార్డెన్ విద్యార్థికి ఆసుపత్రిలో తోడుగా వైద్య సహాయం అందించారు. ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్ చొరవతో విద్యార్థి కోలుకుని ఆరోగ్యంగా తిరిగి వచ్చాడని గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఐ. కొండలరావు ప్రశంసించారు.




విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యం

గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నాము. విద్యార్థుల అనారోగ్య సమాచారం తెలిసిన వెంటనే స్పందించి ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతోంది. మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులను, డిప్యూటీ వార్డెన్లు ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేయడం జరుగుతోంది..

వి. అభిషేక్, ఐటిడి ఏ పి ఓ.

డెంగ్యూతో బాధపడుతున్న మా కుమారుడు చిరంజీవికి అధికారులు చొరవతో మెరుగైన వైద్య సేవలు అందించడవలన పూర్తిగా కోలుకున్నాడు. వచ్చే నెలలో పది పరీక్షలకు హాజరవుతాడు. అధికారులకు చూపించిన చొరవకు కృతజ్ఞతలు.జర్తా పెంటయ్య, విద్యార్థి తండ్రి

## తెలగ కులాన్ని బిసి జాబితాలో చేర్చాలి



అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 16, మేజర్న్యూస్ :విశాఖపట్నం, ఉత్తరాంధ్రలోని తెలగ సామాజిక వర్గాన్ని బీసీల్లో చేర్చాలని ఉత్తరాంధ్ర తెలగ కుల కన్వీనర్ పిన్నింట్ల వెంకట రామారావు (పి.వి.అర్)అన్నారు. ఈ మేరకు ఆయన నిర్విరామంగా ఇచ్ఛాపురం నుండి చేస్తున్న పాదయాత్ర శుక్రవారం విశాఖ నగరానికి పెద్ద ఎత్తున చేరుకుంది. ఎండాడ, విశాలాక్షినగర్,సాగర్ నగర్, అరిలోవ, తాటిచెట్లపాలెం, నక్కవాని పాలెం,మురలీనగర్, మీదగా అక్కయ్య పాలెం చేరుకుంది . అక్కడ నగర తెలగ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున అఖండ స్వాగతం పలికి జై జై తెలగ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి వారి మద్దతు, సంఘీభావం తెలిపారు.తెలగ సంఘాలు, దొరయూత్ నేతలు, గ్రామస్థులు స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు.పివియర్ మాట్లాడుతూ ఇరవై రోజుల కిందట ఇచ్చాపురం నుంచి పాద యాత్ర చేపట్టానని, దీన్ని పాయకరరావుపేటలో ముగిస్తానన్నారు.గత 40 సం?లుగు తెలగ కులస్థులు ప్రతిభ ఉన్నా ఉన్నత చదువులకు దూరంగా ఉన్నారని, ఆర్థికంగా వెనుక బడి ఆకలి బాదలతో జీవిస్తున్నారన్నారు. నెల నెలా వేలు మంది తెలగ కులస్థులు ఆకలి భాధలు తట్టుకోలేక వలసలు వెళ్లి పొట్ట చేత్తో పట్టుకొని జీవిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో తెలగ కులస్థులను బిసిల్లో చేర్చాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలగ సంఘ నేతలు మరియు తాటిచెట్టి సంతోష్ కుమార్,పట్టెపు నాగేశ్వరరావు,మోగంటి రవి, సిద్ధాంతం అప్పారావు, వెంపలి ఆనంద్ , అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీలో గిరిజనులకు అన్యాయం

### ఉమ్మడి జిల్లా తెదేపా అధికార ప్రతినిధి కె. సుబ్బారావు

పాడేరు, ఫిబ్రవరి 16, దీమేజర్ న్యూస్ :ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్సి లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని, జిఓ నెంబర్ :03 రద్దు తోనే ఇంతటి అన్యాయం జరిగిందని, దాన్ని అధిక మించాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తే తప్ప సాధ్యం కాదని ఉమ్మడి జిల్లా తెదేపా అధికార ప్రతినిధి కొట్టగుల్లి. సుబ్బారావు అన్నారు.అయన జి కె విధి మండలం సంకాడ మరియు దామనపల్లి పంచాయతీలలోశంఖరవం కార్యక్రమానికి హాజరై పై విదంగా ప్రభుత్వపని తిరును ప్రశ్నించారు. ఈ సందర్భంగా అయన యువత, ప్రజలతో మాట్లాడుతూ... వైయస్సార్సీపి ప్రభుత్వం వచ్చిన తర్వాత డీఎస్సీ టీచర్ల పోస్టులో 6100 చూపిస్తూ నోటిఫికేషన్ జారీ చేసిందని దీనివల్ల గిరిజనులకు ఒరిగేదేమీ లేదని, జీవో నెంబర్: 03 ను వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేయక పోవడంవల్లే గిరిజన యువతి యువకులు ఎస్ జి టి టీచర్ పోస్టు లు 87 వచ్చాయని, అందులో ఎస్ టి మహిళా రిజర్వేషన్ కి 2 పోస్టులు, ఎస్ టి ఓపెన్ క్యాటగిరీలో 1 పోస్టు రావడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకి మరియు పురుషులకు కలిపి 3 పోస్టులే ఇచ్చారని , జీవో నెంబర్ 03: వైయస్సార్ ప్రభుత్వం అమలు చేయనందుకే 87 టీచర్ పోస్టులు మన గిరిజనులకు మంజూరు చేసార,ఇటువంటి ప్రభుత్వం మనకి ఉండటం అవసరమా అనిప్రశ్నించారు . తెలుగుదేశం పార్టీ 2024లో గెలిచిన తర్వాత నారా చంద్రబాబు నాయుడు, మరియు నారా లోకేష్, గిరిజనులకు అందుబాటులో ఉండేలా జీవో నెంబర్ 03 ని అమలు చేస్తారని ముక్తకంఠంతో ప్రజలకు అరకులో జరిగిన రా కదిలి రా కార్యక్రమంలో స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తు చేశారు . గిరిజన విద్యార్థులు భవిష్యత్తు కావాలంటే బాబు ఘూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అంటూ నారా లోకేష్ చేపట్టినటువంటి శంఖారావం కార్యక్రమం విజయవంతం చేయాలని, సంక్షేమ పథకాలన్నీ కూడా ప్రజల వద్దకు చేరాలంటే చంద్రబాబు నాయుడు మరోసారి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకొనే బాధ్యత మన అందరి పై ఉందన్నారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎం లక్ష్మణరావు,ఎం నాగేంద్ర ప్రధాన కార్యదర్శి, తెలుగు మహిళ సిహెచ్ నూక రత్నం, మాజీ మండల పార్టీ ప్రెసిడెంట్ ముక్కల మహేష్, ఎం బాలయ్య, టిఎన్ఎస్ఎఫ్ వినోద్, సంకాడ ముని సాబ్ పార్వతమ్మ, రైతు సంఘం ఎం.నూకరాజు, సాగిన రంగారావు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు యువతి యువకులు పాల్గొన్నారు

## రాంకీ జర్నలిస్టు క్రికెట్ టోర్నమెంట్ విజేతగా పరవాడ క్రికెట్ జట్టు



పరవాడ, ఫిబ్రవరి 16, మేజర్న్యూస్ : జర్నలిస్టు స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాంకీ ఫౌండేషన్ సౌజన్యంతో విశాఖ ఫార్మా సిటీ క్రీడా మైదానంలో గత రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న రాంకీ జర్నలిస్టు క్రికెట్ టోర్నమెంట్ విజేతగా పరవాడ జట్టు నిలిచింది. ద్వితీయ స్థానాన్ని విశాఖ వెబ్ టైగర్స్ దక్కించుకోగా తృతీయ స్థానాన్ని విశాఖ వెబ్ వారియర్స్ దక్కించుకుంది. ఈ టోర్నమెంట్లో మొత్తం ఏడు క్రికెట్ టీంలు పాల్గొనగా పరవాడ, విశాఖ వెబ్ టైగర్స్ జట్లు ఫైనల్స్ కి చేరుకున్నాయి. రెండో రోజు జరిగిన ఫైనల్ లో పరవాడ క్రికెట్ జట్టు పది ఓవర్లో 115 పరుగులు సాధించింది.116 పరుగుల విజయలక్ష్మితో బరిలోకి దిగిన వెబ్ టైగర్స్ జట్టు 65 పరుగులకు ఆల్ అవుట్ కావడంతో పరవాడ క్రికెట్ జట్టు విజయం సాధించింది. గెలుపొందిన విజేతలకు విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పిపి లాల్ కృష్ణ, పరవాడ డి.ఎస్.పి కెవి సత్యనారాయణ, పరవాడ సీఐ బాల సూర్యరావు, విశాఖ ఫార్మాసిటీ డీజీఎం గిరిధర్ బక్షి, లైజనింగ్ ఏజీఎం రాఘవరెడ్డి, రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ శ్రీకాంత్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన క్రికెట్ టీమ్ల కెప్టెన్లు వైస్ కెప్టెన్లు శ్రీను, సునీల్, రామకృష్ణ , అనిల్, ఉదయ్, ఈశ్వర్, పరవాడ జర్నలిస్ట్ ఫోర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాజు లోకేష్, రాంకీ ఫౌండేషన్ ప్రతినిధులు, జర్నలిస్ట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఐదేళ్లు పాలనలో దోచుకోవడం తప్ప అభివృద్ధి లేదు

### అభివృద్ధికి ఆమడ దూరంలో గిరి గ్రామాలు




పాడేరు,ఫిబ్రవరి 16,మేజర్ న్యూస్ :వైసిపి ఐదేళ్లు పాలనలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి లేదని పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు శుక్రవారం పాడేరు మండలం తుంపాడు పంచాయతీ బయలు వీధి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన గ్రామాలు ఈ ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధికి ఆమడ దూరంలో పోయిందని మళ్లీ తెలుగుదేశం అధికారంలోకి వస్తే తప్ప మన గ్రామాలు అభివృద్ధి చెందావని వచ్చేసరవత్రిక ఎన్నికల్లో మీ ఓటు అనే ఆయుధంతో వైసిపి ప్రభుత్వాన్ని బుద్ధి చెప్పాలని అన్నారు. జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఇంచార్జను మార్చారని మార్చిన ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో కోడ వెంకట సురేష్ కుమార్ గబ్బాడ సింహాచలం డప్పోడి వెంకటరమణ కోటి బాబు, కర్రి దొర, ఆర్లబు రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో పిలుపుమేరకు ఉద్యోగుల ధర్నా



పరవాడ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:ఏపీ ఎన్జీవో పిలుపు మేరకు స్థానిక మండలప్రజాపరిషత్ కార్యాలయము వద్ద శుక్రవారం పరవాడ మండలము లో పనిచేయు ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు వైద్యారోగ్యశాఖ లో పనిచేయు వివిధ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు భోజనవిరామము లో ఉద్యోగుల డిమాండుల పై ధర్నా చేసారు. ధర్నా కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో రాంబాబు సబ్బవరం తాలూకా యూనిట్, ఏపీ ఎన్జీవో సంఘం సహా అధ్యక్షులు, ఏపీ పీఆర్ఎం సంఘం పెందుర్తి అధ్యక్షులు బి వీఎస్ ఫణి కుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నక్కాన చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాకవరంలో ఇంటింటి కుళాయిలకు భూమి పూజ



అనకాపల్లి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలోని పెద్ద మాకవరం గ్రామంలో కేంద్ర జల జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా" ఇంటింటికి కుళాయిలు "కార్యక్రమానికి శుక్రవారం అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, అనకాపల్లి వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద్, కసింకోట వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్, మలసాల కుమార్ రాజా, గ్రామ సర్పంచ్ మొయ్య గంగాభవాని, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### వైసిపి జిల్లా పంచాయతీ రాజ్ విభాగం

## ప్రధాన కార్యదర్శిగా పరవాడ ఎంపీపీ



పరవాడ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:అనకాపల్లి జిల్లా వై.ఎస్.ఆర్.సి.పి వివిధ అనుబంధ విభాగ కమిటీల పదవుల లో భాగంగా పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శిగా మండల ఎంపీపీ పైల వెంకటపద్మ లక్ష్మి శ్రీనివాస్ ను నియమిస్తున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పలువురు ఎంపీపీ కు తమ అభినందనలు తెలియజేశారు.

## ఎన్నికల నిర్వహణకు ముందస్తు చర్యలు



అనకాపల్లి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలను చేపట్టడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ తో కలసి పాల్గొన్నారు. జిల్లాలో జరగనున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చేపట్టిన చర్యలను ఆయన వివరించారు. జిల్లాలో గల పోలింగ్ కేంద్రాలను అన్ని మౌలిక వసతులతో సిద్ధం చేయడం జరిగిందని, నిర్వహణకు అవసరమైన అధికారులు సిబ్బందిని సమాయత్తం చేయడం జరిగిందని చెప్పారు. రూటు మ్యాపులను సిద్ధం చేసినట్లు, అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సమస్యాత్మక అతి సమస్యాత్మ కేంద్రాలను గుర్తించామని వాటి దగ్గర అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. గత ఎన్నికలలో జరిగిన సంఘటనలు పరిశీలించి తదనుగుణంగా ప్రణాళికాయుక్తంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మద్యం ఇతర మాదక ద్రవ్యాల రవాణాను ముందుగానే గుర్తించేందుకు అవసరమైనచోట్ల చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జిల్లాలోని సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా తగిన కమ్యూనికేషన్ ప్లాన్ సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అధికారులు సిబ్బంది పోలీసు సిబ్బంది వాహనాలు గస్తీ సిబ్బంది మొదలైన వాటిని క్షుణ్ణంగా పరిశీలించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈవీఎంలపై ఓటింగ్ ఏ విధంగా చేయాలనే శిక్షణా కార్యక్రమాలు కూడా విస్తృతంగాజరు గుతున్నా యన్నారు. వివాదాలు జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించడం జరిగిందన్నారు. పోలీస్ రెవెన్యూ ఇతర సిబ్బందితో ప్రశాంత వాతావరణంలో ఓటర్లందరూ నిర్భయంగా ఓటింగులో పాల్గొనే విధంగా తగిన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్, సిపిఓ జి రామారావు, నర్సీపట్నం ఆర్డిఓ హెచ్.పీ జయరాం, నర్సీపట్నం పాయకరావుపేట ఎలమంచిలి అనకాపల్లి చోడవరం మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్వోలు, తాసిల్దార్లు ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, డిటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## తగరపువలసలో రైతుబజార్ ప్రారంభోత్సవం



భీమునిపట్నం ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ ఆధ్వర్యం లో భీముని పట్నం మండలం 2వ వార్డు చిట్టివలసలో రైతు బజార్ ప్రారంభోత్సవం జరిగినది. చుట్టుపక్కల ప్రాంత రైతులు ఇబ్బంది పడకుండా వాళ్లకి రైతు బజార్ కట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగాభీమలి జీవీఎంసీ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి , పద్మనాభం ఎంపీపీ కంటుభుక్త రాంబాబు,అగ్రికల్చర్ ఎడ్వేజర్ చైర్మన్ దంతులూరు పెదబాబు,మార్కెటింగ్ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు,జీవీఎంసీ కో ఆప్షన్ కొప్పల ప్రభావతి,మార్కెట్ కమిటీ మెంబర్ బాగం సుధాకర్,1వ వార్డ్ నాయకులు అక్రమాని రామునాయుడు,2వ వార్డ్ ఇంచార్జి?????? శిల్లా కరుణాకర్ రెడ్డి, వైస్ఎంపీపీ బోని బంగారు నాయుడు కొప్పల రమేష్, జీరు వెంకటరెడ్డి, జీరు సుజాత, పర్మిల, మార్కెటింగ్ కమిటీ ఎ. డి. హొసన్, సెక్రటరీ లక్ష్మి చైతన్య తదితరులు పాలుగొన్నారు.



## ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పండి



గరుగుబిల్లి, ఫిబ్రవరి 16, మేజ ర్ న్యూస్: ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించాల ని, మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులు వాలంటీర్లకు పిలుపునిచ్చారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గొ ట్టివలస, సివ్వాం గ్రామ సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న వాలంటీర్లకు శుక్రవారం సేవా మిత్ర పురస్కారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గొట్టివలస సచివాలయం పరిధిలో వాలంటీర్లు గుల్ల రత్నకుమారి, బోను ఈశ్వరమ్మ, బోను కరుణ అజ్జరాపు భారతి, దొగ్గ రూప, మూడడ్ల దివ్యతేజ, బోను దిలీప్ కుమార్ చుక్కల రవికుమార్, అయిక అప్పన్న, బోను జనార్ధనరావు, బొద్దాన సింహగిరి లను ఘనంగా ఎంపీపీ రామారావు జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడుతో పాటు ఎంపీడీవో పైల సూర్యనా రాయణలు సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామారా వు, జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు లు మాట్లాడుతూ అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందడానికి, ప్రభుత్వానికి మంచి పేరు రావడానికి వలంటీర్లే కారణ మని అభినందించారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా వలంటీర్లే గుర్తుకొస్తున్నారని, వారు వ్యవస్థలో కీలకంగా మారారని ప్రశంసించారు. వాలంటీర్లకు మరింత మేలు చేసేందుకు

# సీతం గర్ల్స్ హాస్టల్‌లో ఘనంగా రథసప్తమి వేడుకలు

విజయనగరం టౌన్, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్: స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో రథ సప్తమి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల కరస్పాండెంట్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డాక్టర్ బొత్స ఝాన్సి లక్ష్మి మరియు కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొత్స ఝాన్సి లక్ష్మి విద్యార్థులకు రథ సప్తమి విశిష్ఠతను వివరిస్తూ,భూమిపై జీవరాశులు సుభిక్షంగా మనగలుగుతున్నారంటే అందుకు కారణం సూర్యుడే. ఈ కారణంగానే సూర్యుడిని కనిపించే దేవుడు అని అంటారు. హిందూ సంప్రదాయం ప్రకారం మాఘ మాస శుక్ల పక్షం సప్తమి తిథి నాడు సూర్యుడు ఏడు గుర్రాల రథంపై దక్షిణాయనం ముగించి పూర్వోత్తర దిశగా ప్రయాణం చేస్తాడని ఆరోజున రథ సప్తమి జరుపుకుంటామని,సూర్యుడు ఏడు గుర్రాలు ఏడు వారాలకు సంకేతాలు. ఈ ఏడు గుర్రాలను వేదఛందస్సులు అని అంటారు. గాయత్రి, త్రిష్టుప్, జగతి అనుష్టుప్, పంక్తి, బృహతి, ఉష్ణిక్ అనే ఏడు గుర్రాల రథంపై భానుడు స్వారీ చేస్తాడు. మేషం నుంచి మీనం వరకు ఉన్న పన్నెండు రాశుల్లో ప్రయాణిస్తారు. ఈ 12 రాశులను పూర్తి చేయడానికి సూర్యరథానికి ఏడాది సమయం పడుతుంది. సూర్యజయంతి అంటే సూర్యుడి పుట్టినరోజు కాదు.. రథాన్నెక్కి సూర్యుడు సాగించే ప్రయాణం ఈ



రోజు నుంచి మొదలవుతుంది అని పేర్కొన్నారు.ఈ సదర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ సూర్యకాంతిలోని కిరణాల ప్రభావం వల్లే శరీరానికి సహజసిద్ధంగా విటమిన్ 'డి' లభిస్తుంది. సూర్యకిరణాలు శరీరంపై తప్పక ప్రసరించాలి. అందుకే వైదిక వాఙ్మయం.. సంధ్యావందనం,



సూర్యనమస్కారాలు మొదలైన ప్రక్రియల్ని ప్రవేశపెట్టింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామమూర్తి,చీఫ్ వార్డెన్ కెప్టెన్ సత్య వేణి ,విద్యార్థులు పాల్గొన్నారు.

## గొల్ల బాబూరావు కి ఘన స్వాగతం
## పలికిన వైసిపి నాయకులు



పాయకరావుపేట ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్:రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేసి అనంతరం పాయకరావుపేట కి విచ్చేసిన ఎమ్మెల్యే గొల్ల బాబురావుకి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్,వైకాపా మండల అధ్యక్షుడు చిక్కల రామారావు ఆధ్వర్యంలో తుని రైల్వే స్టేషన్ వద్ద పాయకరావుపేట వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు ను వైసిపి నాయకులు పూల బొకేలు,పూలదండలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా,జడ్పిటిసి లంక సూర్యనారాయణ, పాయకరావుపేట ఉప సర్పంచ్ జగతా శ్రీను,దేవవరపు రాజేష్ ఖన్నా,నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ, కొప్పిశెట్టి రామ్మోహన్,జొన్నకూటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీం కోర్టు తీర్పు హర్షనీయం : ఆమ్ ఆద్మీ



విజయనగరం కలెక్టరేట్ ఫిబ్రవరి16,మేజర్ న్యూస్:రాజ్యాంగ విరుద్ధమైన ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని వెంటనే నిలిపివేయాలని సుప్రీం కోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు పట్ల ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.దయానంద్ హర్షం వ్యక్తం చేసారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎలక్టోరల్ బాండ్లను పారదర్శకత కోసం తెచ్చామంటూ బీజేపీ ఇంతవరకు సమర్థించుకుంటూ వచ్చిందని, కానీ దీనివలన క్విడ్ ప్రోకో కు అవకాశం ఉంటుందని, పాలనా విధానంపై ప్రభావం చూపిస్తుందని సుప్రీం కోర్ట్ స్పష్టంగా చెప్పిందని అన్నారు. అలాగే పౌరులు సమాచారం తెలుసుకునే అవకాశం లేనందున సమాచార హక్కు చట్టం ఉల్లంఘన కిందకు వస్తుందని కూడా వ్యాఖ్యానించిందని అన్నారు. కేంద్రం అధీనంలో వున్న ఎస్బీఐ కి వీటిని అప్పగించడం, వివరాలు రహస్యంగా ఉంచడం వలన ఎవరు ఎంత మొత్తం బాండ్లు కొనుగోలు చేస్తున్నారో, ఏ పార్టీకి అందజేస్తున్నారో అన్న వివరాలన్నీ ఎస్బిఐ ద్వారా కేంద్రంలో అధికారంలో వున్న పార్టీ మాత్రమే తెలుసుకునే అవకాశం ఉంటుందని అటువంటప్పుడు అధికార పార్టీకే తప్పా ఇతర పార్టీలకు విరాళాలు వచ్చే పరిస్థితి ఉండదని అన్నారు. డబ్బు, ఇతర ప్రలోభాలు లేకుండా ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు మరిన్ని చర్యలు కూడా అవసరమని అభిప్రాయపడ్డారు.

# నా వరకూ వస్తే చెరువుల కైనా కూడా స్క్రూటినీ చేసేస్తా.!

### ఢీ పట్టా భూములపై స్పందించిన డి.ఐ.ఒ.యస్..!
### ఆందోళనలో కింద స్థాయి అధికారులు ?

మెరకముడిదాం,ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ మెరకముడిదాం మండలం చెల్లాపురం "ఢీ" పట్టా భూములు వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. వీటిపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన గ్రామ సర్పంచ్ కు డి.ఐ.ఒ.యస్ చీపురుపల్లి వారు ఈ స్పందించారు. నా వరకూ వస్తే, కొండ పోరంబోకు భూములే కాదు. ఏకంగా చెరువుల కైనా స్క్రూటినీ చేసేస్తాను. మండల సర్వేయరు ఇచ్చిందే నాకు ప్రామాణికం. అవి చెరువులా, గెడ్డలా, హిల్ టాపా, కొండ చివర ప్రాంతమా, స్క్రూటినీ చేసినంత భూమి లోకేషన్ లో ఉందా! లేదా! నిభందనలు అన్నీ, పాటించి నా వద్దకు ఫైలు పంపించారా! లేదా! అన్నది నాకు అనవసరమైన విషయం. తప్పో, ఒప్పో మండల సర్వేయరు ఇచ్చినది స్క్రూటినీ చేయడమే నా వంతు, అంటూ రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయరు శ్రీనువాసరావు వ్యాఖ్యానించారని,చెల్లాపురం పంచాయతీ సర్పంచ్ ఆరోపించారు. "కొండ నాలుకకు మందు కెలితే ఉన్న నాలుక ఊదిందన్న" సామెత చందాన, చెల్లాపురం పంచాయితీ ఢీ పట్టా భూముల వ్యవహారం లో గ్రామ సర్పంచ్ డి.ఐ.ఒ.యస్ కు ఫిర్యాదు చేస్తే ఆయన పై విధంగా స్పందించడం ఆవేదనకు గురిచేసిందని సర్పంచ్ మేజర్ న్యూస్ కు తెలిపారు. డి.ఐ.ఒ.యస్ సమస్యను పరిష్కారం కోసం చూడాలే గానీ, ఈ విధంగా అనడం తో సర్పంచ్ ఖంగుతిన్నారు. చెల్లాపురం గ్రామ పంచాయితీ లో తప్పుడు ఢీ పట్టాలు పంపిణీ కి అధికారులు తీసుకొంటున్న చర్యలు రోజుకో మలుపు తిరుగుతున్నాయని చెప్పడం లో సందేహం లేదు.రాజకీయ ప్రలోభాలుకు లోబడి నిభందనలు కు విరుద్ధంగా, "తప్పులు తడకలతో "కూడిన రైతులు పేర్లు ను స్క్రూటినీ చేసి వివాదాల్లో



చిక్కుకున్న మండల సర్వేయర్ పై డి.ఐ.ఒ యస్ ఫిర్యాదు చేస్తే ఆయన ఈ విధంగా స్పందించడం బాధాకరమని సర్పంచ్ ఆవేధన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు అన్నిటినీ నిశితంగా పరిశీలిస్తే, అధికారులు అందరూ,కూడబలుక్కుని "ఢీ" పట్టా భూముల వ్యవహారం లో అధికారులు ముందుకు సాగుతున్నట్లు అనుమానాలున్నాయని తెలిపారు.లేకుంటే ఎందుకు స్పందించరని సర్పంచ్ ఆరోపిస్తున్నారు. సర్పంచ్ ఆరోపణలు కు అధికారులు, విచారణ జరిపిస్తే నిజాలు నిగ్గు తేలే అవకాశం ఉందని, కానీ పై స్థాయి అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోక పోవడం తో తప్పని తెలిసే ఆ దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారని ఆరోపణలు కూడా బలంగానే వినిపిస్తున్నాయి. ఇక చేసేది లేక చివర ప్రయత్నం గా భాదిత రైతులు తరఫున సర్పంచ్ సోమవారం మండల స్థాయిలోనూ, డివిజనల్ స్థాయిలోనూ,, జిల్లా గ్రీవెన్స్ లో పిర్యాదులు చేసి, తదనంతరం న్యాయ పోరాటానికి సిద్దమైనట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది. చివరకు ఈ "ఢీ" పట్టా భూముల వ్యవహారం అటు తిరిగి ఇటు తిరిగి ఏ విధమైన పరిణామాలు కు దారి తీస్థాయోనని, కింద స్థాయి అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం

## ఆరోగ్య ప్రదాత ఆదిత్యుని ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలి



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:ఆరోగ్య ప్రదాత ఆదిత్యుని ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. ఈరోజు రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని బాబామెట్టలో వేంచేసియున్న ఏడు కోవెలలోని సూర్యభగవానుని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదల ప్రకారం పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేకంగా అర్చనలు చేసి వేదాశీర్వచనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన కార్యదర్శి పి. శివకుమార్, ప్రధాన అర్చకులు ఆలవెల్లి నరసింహ శర్మ మాట్లాడుతూ విశ్వానికి ఆరోగ్య ప్రదాత అయిన ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడని అన్నారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సాంప్రదాయపద్ధతిగా పొంగలి వంటివి నైవేద్యంగా సమర్పించి ఆదిత్యునిని కొలుచుకోవడం రథసప్తమి ప్రత్యేకతని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ స్వామివారిని కోరుకున్నట్లు చెప్పారు. ప్రతి ఏడాది ఏడు కోవెలలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కేవీపీ రాజు, కార్యవర్గ సభ్యులు రాజు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలి

### పిఎసిఎస్ బ్యాంక్ చైర్పర్సన్ సద్దు

దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- దేశవ్యాప్తంగా సహకార సంఘాలను కంప్యూటర్ కరణ చేపడుతున్న నేపథ్యంలో రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గుంటసీమ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో కంప్యూటర్ కరణ ఆన్లైన్ సౌకర్యాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ బ్యాంక్ చైర్ ర్సన్ సద్దు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం స్థానిక విలేకరులకు ప్రకటన విడుదల చేశారు. ఇక్కడి బ్యాంకు లోనే 1987 ఏడాది నుంచి వ్యవసాయ రైతుల సభ్యత నమోదులు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో సభ్యత్వం కలిగి ఉన్న వ్యవసాయ రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. ఇ0దుకు సంబంధించి వ్యవసాయ రైతులు తమ ఫోటో ఒకటి తో పాటు ఆధార్ కార్డు, భూమి పట్ట వన్ బి జిరాక్స్ కాపీలను ఇక్కడి బ్యాంకు సీఈవో గొల్లూరి కేశవరావుకు అందజేయాలన్నారు. మండల వ్యవసాయ సభ్యత్వ రైతులు తూచా తప్పకుండా ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. పూర్తి వివరాలకై దుంబ్రిగుడ కేంద్రంలో గల పిఎసిఎస్ బ్యాంకును సంప్రదించాలన్నారు

## నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకును ప్రారంభించిన స్వామి



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 16, మేజర్న్యూస్: నగరంలోని ఒకటవ డివిజన్లో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకును డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. వేణుగోపాలపురం ప్రాంతంలో తాగునీరు లేక ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొనేవారు. 23 లక్షలు వెచ్చించి 40 కిలోలీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రారంభోత్సవం చేయడంతో ఆ ప్రాంత వాసులకు దాహార్తిని తీర్చే అవకాశం ఏర్పడింది. అలాగే 17 డివిజన్లో 25 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన కుళాయి కనెక్షన్ లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసిపి పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, వైసిపి నాయకులు ముచ్చు శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరంలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈరోజు అనేక ప్రాంతాలలో కొళాయి కనెక్షన్లు, వాటర్ ట్యాంకు ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉంటుందని చెప్పారు. నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ కనీస అవసరాలను తీర్చేందుకు ఆయన తనవంతు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తుంటే, కోలగట్ల వీరభద్ర స్వామి స్థానికంగా అభివృద్ధే ధ్యేయంగా సాగుతున్నారన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామిని గెలిపించి నట్లైతే నగరం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయరు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చులయా యాదవ్, నగరపాలక సంస్థ ఇంచార్జి ఈఈ దక్షిణామూర్తి,డిఈ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

### వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా
## అన్ని జాగ్రత్తలు తీసుకున్నాము
### - డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి వెల్లడించారు. ఈరోజు 32,49 డివిజన్లోని నాయుడు కాలనీ, గాజుల రేగలోని ఎస్సీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కుళాయిలను ఆయన ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా కుళాయిలు లేక ఇబ్బందులు ఎదుర్కొనే స్థానిక ప్రజలకు ఊరట లభించినట్లయింది.కుళాయిలు ప్రారంభోత్సవం అనంతరం మీడియాతో కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ ఈరోజు వివిధ చోట్ల కుళాయిలను ప్రారంభించామని, దీని ద్వారా 700 మంది కుటుంబాలకు తాగునీరు అందించే ఏర్పాట్లు చేశామన్నారు. 23 లక్షల రూపాయలు వెచ్చించి వివిధ ప్రాంతాల్లో కులాయి కనెక్షన్లను ఏర్పాటు చేశామన్నారు. 15వేల కిలో లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మించిన తర్వాత మూడు డివిజన్లకు మంచినీటికి సమస్య లేకుండా కృషి చేసామన్నారు. స్టోరేజ్ కెపాసిటీని మెరుగుపరిచామన్నారు. 50వ డివిజన్లో 36 లక్షల రూపాయలు వెచ్చించి పైప్లైన్ వేశామన్నారు. ఇదివరకు ఉన్న పైప్ లైన్లకు అవసరమైన వారికి కులయి కనెక్షన్లు ఇచ్చి తాగునీటి పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పర్యటించగా ప్రజల నుండి వచ్చిన వినతుల మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. నగరం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతాలలో సైతం ప్రజావసరాలను తీర్చగలిగామన్నారు. ప్రజలు మరోసారి తనకు శాసనసభ్యునిగా అవకాశం ఇచ్చినట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని పునరుద్ఘాటించారు. గాజులరేగ ప్రాంతంలో 2019 వరకు ప్రజలు తాగునీటి కోసం అనేక ప్రాంతాలకు బిందెలు పట్టుకుని వెళ్లాల్సి వచ్చేదని ప్రస్తుతం ఇంటింటికి కులాయి కనెక్షన్లు ఇచ్చామన్న ఆనందం మనస్ఫూర్తిగా కలిగిందన్నారు. ఇప్పటికే ఎనిమిది వేల నూతనంగా కొలాయి కనెక్షన్లను మంజూరు చేసామని వెల్లడించారు. గత ప్రభుత్వం కాళీ గొట్టాలను వేసి విడిచి పెట్టిందని కానీ, తాము మాత్రం పైపులైన్లు వేయడమే కాకుండా కొళాయి కనెక్షన్లను మంజూరు చేసిన విషయాన్ని గుర్తించాలన్నారు. అవసరమైన ప్రతి ప్రాంతానికి పైపులైన్లు ఏర్పాటు చేసి కులాయి కనెక్షన్లు అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు ఎన్ని లక్ష్మణరావు, జోనల్ ఇన్చార్జిలు బొద్దాన అప్పారావు, మారం బాల బ్రహ్మారెడ్డి, రెడ్డి గురుమూర్తి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు నడిపిల్ల ఆదినారాయణ, వైసీపీ నాయకులు కనుగులు రాజా తదితరులు పాల్గొన్నారు

## లోకేష్‌ని కలిసిన నాగులపల్లి



గుర్ల, ఫిబ్రవరి 16,మేజర్న్యూస్ : టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ని ఆ పార్టీ చీపురుపల్లి ఐటిడిపి అధ్యక్షుడు నాగులపల్లి నారాయణరావు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయనగరం జిల్లాలో శంఖారావం పాల్గొనేదుందుకు నెల్లిమర్ల వచ్చిన నారా లోకేష్ ను జిల్లా పార్లిమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున సమక్షంలో శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా తాను సోషల్ మీడియా వేదికగా టిడిపి తరుపున చేపడుతున్న కార్యక్రమాలను లోకేష్ కి వివరించారు. " పార్టీ కోసం సోషల్ మీడియా వేదికగా బాగా పనిచేశావని కితాబునిస్తూ రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా మరింత బాగా పని చేయాలని నారా లోకేష్ సూచించినట్టు నారాయరావు మీడియా కి తెలిపారు.

## అధిక సంఖ్యలో వేతనదారులు పనుల్లో పాల్గొనాలి

### ఏపీవో గౌరీనాథ్, జె ఇ శ్రీనివాస రావులు వెల్లడి

గరుగుబిల్లి, ఫిబ్రవరి 16, మేజ ర్ న్యూస్:ఉపాధి హామీ పథకం పనుల్లో అధిక సంఖ్యలో వేతన దారులు పాల్గొనేలా క్షేత్ర సహా యకులు చర్యలు చేపట్టాల్సి ఉందని మండల ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్, జె ఈ దొడ్ల శ్రీనివాసరావులు అన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల్లో పాల్గొన్న వేతనదా రులకు సంబంధించిన మస్త ర్లను తనిఖీ చేశారు. అనంతరం ఏపిఓ గౌరీనాథ్ , జె ఈ శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు కనీసవేతనం తగ్గకుండా సాంకేతిక సహాయకులు కొలతలు ఇచ్చిన మేరకు పనులు చేయించాలన్నారు. ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొం టున్న వేతన దారులకు నిర్దేశిం చిన వేతనం గిట్టుబాటు అయ్యేలా ఉపాధి హామీపథకం అధికారులు ముందుగా కొలతలు ఇచ్చిన అనంతరం పనులు చేయించాలని ఈసందర్భంగా అధికారులకు సూచించారు. వేతనదారులకు విధిగావేతనం గిట్టుబాటు అయ్యేలా ఉపాధి హామీ పథకం



అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంద న్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం పనుల్లో అధిక సంఖ్యలో వేతనదారులు పాల్గొనేలా చర్యలుచేపట్టాల్సి ఉందని ఈసందర్భంగా క్షేత్ర సహాయ కులకు దిశ నిర్దేశం చేశారు. ఉపాధి హామీపథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు ఎప్పటి కప్పుడు బిల్లులు చెల్లించేందుకు గాను పనులు జరిగిన వెంటనే బిల్లులను అప్లోడ్ చేయాల్సి ఉందని తద్వారా సకాలంలో వేతనాలు చెల్లింపులకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.

### స్వయంభు గౌరీశ్వర స్వామి ఆలయంలో
### ఘనంగా మహా శివరాత్రి కళ్యాణ రాట మహోత్సవం

చోడవరం ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్- చోడవరం పట్టణంలోని అతి పురాతన శివాలయం స్వయంభు గౌరీశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి కళ్యాణరాట మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. దేవాదాయ శాఖ ఈవో ఎస్ వి సత్యనారాయణమూర్తి, ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గూనూరు సత్యనారాయణ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. గోపూజ, గణపతి పూజ నిర్వహించి గౌరీశ్వర స్వామి కళ్యాణరాట మహోత్సవాన్ని భక్తి,శ్రద్ధలతో జరిపారు .మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు తో పాటు, ఎంపీపీ గాడి కాసులమ్మ, వైసిపినాయకులు, స్థానిక పెద్దలు, భక్తులు పాల్గొన్నారు

## గౌరీపట్నంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

చోడవరం ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్- మండలంలోని గౌరీపట్నం గ్రామ శివారు పెద్దేరు నది సమీపంలో గల సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుండి సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు. సాయంత్రం తీర్థ మహోత్సవంలో గుర్రపు పందాలు, ఎడ్ల పందాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు..

### అన్నవరం సత్యనారాయణ స్వామిని దర్శించుకున్న సినీ నటి హేమ



పాయకరావుపేట ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్.:రథ సప్తమి సందర్భంగా పవిత్ర పుణ్యక్షేత్రమైన అన్నవరం సత్యనారాయణ స్వామిని ప్రముఖ సినీ నటి హేమ శుక్రవారం దర్శించుకున్నారు. పాయకరావుపేటకు చెందిన అన్నవరం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దోమాడ సుందర్రావు దగ్గరుండి నటి హేమకు స్వామివారి దర్శనం చేయించారు.అలాగే నటి హేమ చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే వాహనదారులపై చర్యలు తప్పవు

### - విజయనగరం ట్రాఫిక్ సిఐ రంగనాథ్.



విజయనగరం క్రైమ్ ఫిబ్రవరి 16(మేజర్ న్యూస్): విజయనగరం పట్టణంలో జిల్లా ఎం.దీపిక, ఆదేశాలతో ఫిబ్రవరి 16న మైనరు డ్రైవింగ్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లుగా ట్రాఫిక్ సిఐ రంగనాథ్ శుక్రవారం తెలిపారు.విజయనగరం పట్టణంలోని ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ సిఐ రంగనాథ్ ఆధ్వర్యంలో ఎస్ఐలు లోవరాజు, సంబాన రవి, ఎ.ఎం.రాజు, త్రినాథ్ మరియు సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాల డ్రైవింగ్ చేస్తున్న 17మంది మైనర్లను, వారి వాహనాలను అదుపులోకి తీసుకొని, ట్రాఫిక్ పోలీసు స్టేషనుకు తరలించారు. వాహనాల రికార్డులను పరిశీలించి, మైనర్లకు వాహనాలు ఇచ్చిన వాహన యజమానులను, వారి తల్లిదండ్రులను స్టేషనుకు పిలిచి, కౌన్సిలింగ్ నిర్వహించారువాహనాలకు సక్రమంగా రికార్డులు ఉన్నా డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం నేరమని ట్రాఫిక్ సిఐ రంగనాథ్ అన్నారు. ఎవరైనా వహనదారుడు లేదా తల్లిదండ్రులు మైనర్లు అయిన తమ పిల్లలకు వాహనాలు ఇస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. మరోసారి డ్రైవింగ్ చేస్తూ మైనర్లు పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వాహన యజమానులు, తల్లిదండ్రులపై చర్యలు తప్పవన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి, ప్రమాదాలకు కారణమైతే అందుకు పూర్తి బాధ్యత వహనదారుడే వహించాల్సి ఉంటుందన్నారు. మీ పిల్లల సంతోషాలకు బళ్లను అప్పగిస్తే .. ప్రమాదాలకు కారణమైన, ప్రమాదానికి గురైనా ఇన్సూరెన్స్ పొందడంలో ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. కావున, వాహనదారులు మైనర్లకు వాహనాలను ఇవ్వడంలో అప్రమత్తంగా ఉండాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సిఐ రంగనాథ్ హెచ్చరించారు. అనంతరం, ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ఈ-చలానాలను విధించారుఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు లోవరాజు, శంబాన రవి, ఎ.ఎం.రాజు, త్రినాథ్, పోలీసు సిబ్బంది, మైనర్ల తల్లిదండ్రులు పాల్గొన్నారు

### వికాస్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో బ్లాక్ ప్రింటింగ్ యూనిట్ ని ప్రారంభించిన చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర

విజయనగరం టౌన్, ఫిబ్రవరి 16, మేజర్న్యూస్: విజయనగరం స్థానిక వైష్ణవ వారి వీధిలో గల వికాస్ మానసిక దివ్యంగుల పాఠశాల ఆధ్వర్యంలో దివ్యాంగుల మనుగడ కోసం వారి అభివృద్ధి కొరకు హస్త కలలను ప్రోత్సాహిస్తూ పాఠశాల ఆవరణలో బ్లాక్ ప్రింటింగ్ యూనిట్ యొక్క ప్రారంబహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా పరిషత్ చైర్మన్ %డ% వై.యస్.ఆర్. సి.పి. డిప్యూటీ రీజనల్ కో ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర(సిరమ్మ) శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా శుక్రవారం నాడు తమ చేతులతో మీదగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు స్థానిక నిర్వాహకులు మహిళలతో కలిసి సిరమ్మ స్వయంగా తమ చేతితో వస్త్రాల పై పలు డిజైన్ లతో ప్రింటింగ్ వేసి వస్త్రాలను తయారు చేశారు . మహిళలు అంతా ఒక చోట కలిసి తమ స్వయం కృషితో చాలా అందంగా తయారు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు . అనంతరం స్థానిక



పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులతో సరదాగా ఆప్యాయతతో, ప్రేమ అనురాగలతో,అక్కున చేర్చుకొని వాళ్లకు కావలసిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు . పిల్లలంతా సిరమ్మ తో సరదాగా గడిపారు. అనంతరం పిల్లలందరికి చాకోలెట్లు పంచారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు



గరుగుబిల్లి ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్: మండల పరిధిలోని పలు గ్రామాల్లో రథసప్తమి వేడుకలను మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా సూర్యనా రాయణ మూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధముగా రథసప్తమి సందర్భంగా ప్రత్యే కంగా తయారు చేసిన ప్రసాద ములను నివేదించారు. మండల పరిధిలోని గరుగుబిల్లి, రావుపల్లి, కొత్తూరు, రావి వలస, తోటపల్లి తదితర గ్రామాల్లో రథసప్తమి వేడుకల ను ఘనంగా నిర్వహించారు.

# పారిశుద్ధ్య పనులు పక్కాగా నిర్వహించాలి

**- చెత్తలు రోడ్ల పై వేస్తే చర్యలు తీసుకుంటాం**
**- మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి**



**బొబ్బిలి, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్య పనులు పక్కాగా నిర్వహించాలని, రోడ్ల పై చెత్తలు వేస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా పర్యావరణ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో పాత బొబ్బిలి సచివాలయ పరిధిలో శుక్రవారం విస్తృత స్థాయి పర్యటన నిర్వహించారు. అనంతరం వార్డ్ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ వారిని వారి వార్డుల పరిధిలో షెడ్యూల్ ప్రకారం కాలువలను శుభ్రపరుస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య కార్మికులతో చర్చించి తడి చెత్త మరియు పొడి చెత్త శాగ్రిగేషన్ ఏ విధంగా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. వార్డులో ఉన్న ప్రతి చిన్న డ్రైన్ సైతం విడిచి పెట్టకుండా డీసిల్టేషన్ జరగాలని, వార్డు పరిధిలో ఎక్కడ విచ్చలవిడిగా చెత్తలు వేసిన ఉపేక్షించేది లేదని ఆదేశించారు. పాత బొబ్బిలి ప్రాంతంలో కొన్ని ఏరియాలను సూచించి అక్కడ పారిశుద్ధ్యం మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ వారికి ఆదేశించారు. తదుపరి పాతబొబ్బిలి జంక్షన్లో ఉన్న గ్రంథాలయాన్ని సందర్శించి అక్కడ ఉన్న పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయానికి ఎంత మంది వస్తున్నది అక్కడగల కేర్ టేకర్ ను అడిగి తెలుసుకున్నారు.

# ఎపిటిఎఫ్ రాష్ట్ర అకాడమిక్ కౌన్సిలర్‌గా జేసీ రాజు



**బొబ్బిలి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:** జిల్లాకు చెందిన సీనియర్ ఉపాధ్యాయ సంఘం నాయకుడు జేసీ రాజు ని ఎపిటిఎఫ్ రాష్ట్ర అకాడమిక్ కౌన్సిలర్ గా, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర నాయకత్వం నియమిస్తూ కీలక బాధ్యతలు అప్పగించింది. అలాగే ఆ సంస్థ నిర్మాణం, అభివృద్ధి, ఉద్యమ కార్యకలాపాలను చురుకుగా నిర్వహిస్తూనే, ఐక్య ఉద్యోగ, ఉపాధ్యాయ ఉద్యమాల బాధ్యతలలో భాగంగా బొబ్బిలి, గజపతినగరం నియోజకవర్గా లను జేసీ రాజు కి అప్పగించడమైనదని ఎపిటిఎఫ్ జిల్లా గౌరవం అధ్యక్షుడు బంకురు జోగినాయుడు తెలిపారు.

# విజయనగరం

## వేగావతి నదిలో భక్తులు సామూహిక నదీ స్నానం



**బొబ్బిలి, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** రథసప్తమి శుభసందర్భంగా బొబ్బిలి మండలం పెంట గ్రామంలో శుక్రవారం శ్రీవేగావతి నదిలో సామూహిక నదీస్నానం, సామూహిక సూర్యనమస్కారాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమరసతసేవాఫౌండేషన్ డివిజన్ ధర్మప్రచా రకులు ధూపంవాసు మాట్లాడుతూ సూర్యభగవానుడు ప్రత్యక్ష దైవమని, భూమి మీద ఉంటున్న సమస్తజీవరాసులకు శక్తిచైతన్యం ప్రసాదించే దైవమని అన్నారు. అనంతరం భక్తులు శ్రీ అన్నపూర్ణ సాహితీ నగిరేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మండలసంయోజక్ గేదెలజనార్ధనరావు బొబ్బిలి, బూర్జవలస, మరియు స్థానికభక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# కొట్యాడలో రెండో విడత ఆరోగ్య సురక్ష పాల్గొన్న ఎంపీపీ గేదెల

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** మండలము లోని కొట్యాడ సచివాలయంలో, లక్కవరపుకోట మండలం రెండవలివిడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఎల్ కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని కలిసి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లు కోసం అడిగి తెలుసుకున్నారు గత కొన్ని రోజులుగా విశ్రాంతి లేకుండా శ్రమిస్తున్న వైద్య సిబ్బందిని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. అక్కడున్న కొంతమంది వృద్ధులను కలిసి ఆరోగ్య సురక్ష ద్వారా ఏర్పాటు చేయబడిన అన్ని రక్త పరీక్షలు గురించి వాళ్ళకి వివరించి చెప్పారు ప్రతి ఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం లో ఏ రాష్ట్ర ప్రభుత్వము నిర్వహించని ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వము మాత్రమే అని ప్రతి ్య పేదవాడి ఆరోగ్య రక్షన పై సీఎం జగన్ ప్రత్యేక ద్రుష్టి పెట్టారని అందుకే రెండో విడత ఆరోగ్య సురక్ష ప్రారంభించారన్నారు అలాగే ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా 25 లక్షలు వరకు ట్రీట్ మెంట్ చేసుకునే అవకాశం పేద్ధ మధ్య తరగతి ప్రజ లకు కల్పించారు అన్నారు ఈ కార్యక్రమంలో



కొట్యాడ సర్పంచ్ కొట్యాడ దేవి మహేష్, కొట్యాడ జగన్నాథం, కరెడ్ల దేముడు, కొట్యాడ దేముడు, వైద్య సిబ్బంధి, డాక్టర్ వి శ్రీనివాస్, జోసఫ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి నెలాఖరులోగా జగనన్న ఇళ్ళ నిర్మాణం పనులు పూర్తి చెయ్యాలి

**: ఎంపిడిఓ రవికుమార్**



**బొబ్బిలి, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ళ నిర్మాణం పనులు పక్కాగా పూర్తి చెయ్యాలని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో సంబంధించిన హౌసింగ్, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రవికుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి నెలాఖరులోగా జగనన్న ఇళ్ళ నిర్మాణం పనులు పూర్తి చెయ్యాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ పలగర అప్పయ్య,ఎఇ అల్లు సూర్య నారాయణ తదితర సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# నారా లోకేష్ సభతో టిడిపి క్యాడర్‌లో నూతన ఉత్సాహం



**బాడంగి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:** ఈనెల 14వ తేదీన బాడంగిలో టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం 'బహిరంగ సభ 100% విజయవంతం అయిందని బాడంగి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు తెంటు రవిబాబు అన్నారు శుక్రవారం బాడంగి మండల కేంద్రము లో సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ ఈ సభకు అనుకున్న దానికంటే అధిక సంఖ్య లో జనం హాజరయ్యారని సుమారుగా 20,000 మందికి పైగా టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు హాజరయ్యారని ఇది ఎంతో ఆనందదాయకమైన విషయం అని ఆయన అన్నారు ఈ సభ విజయవంతం కావడంతో బాడంగి మండలంలోని టిడిపి పార్టీ క్యాడర్ అందరిలోనూ నూతన ఉత్సాహము వచ్చిందని ఇప్పటికే మండలంలోని అనేక గ్రామాల్లో వైకాపా కు చెందిన నాయకులు కార్యకర్తలు టిడిపి పార్టీలోకి వలసలు వచిస్తున్నాయని రాబోయే కాలంలో మరింత మంది టిడిపిలో చేరడం తద్యమని ఆయన జోస్యం చెప్పారుఈ సభ విజయవంతం అవడంతో వచ్చే ఎన్నికల్లో టిడిపి వాళ్ళందరికీ సైనికుల్లా పనిచేయడానికి ఒక టానిక్ లా పనిచేస్తుందని ఆయన అన్నారు సూపర్ సిక్స్ పథకాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంక్షేమము అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉంటుందని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతారని ప్రజలంతా తప్పనిసరిగా వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీని ఆశీర్వదిస్తారని అధికారంలోకి తీసుకు వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు ఈ సభకు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్ర పోటీలకు జ్యోతిబా పూలె విద్యార్థుల ప్రాజెక్ట్ ఎంపిక



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** మండలం లోని జమ్మదేవి పేట కేంద్రంగా పని చేస్తున్న కొత్తవలస జ్యోతి బా పూలె విద్యార్థులు తయారు చేసిన బయో బాగ్ ఎన్ అల్టర్నేటివ్ తో ప్లాస్టిక్ అనే ప్రాజెక్ట్ జిల్లా ఎగ్జిబిషన్ లో ప్రదర్శించగా ఇది రాష్ట్ర స్థాయి ఎగ్జిట్కబీసన్ కి ఎంపిక అయినట్టు పాటశాల ఎచ్ ఎం యూ విజయకుమార్ గురువారం తెలిపారు ఈ ప్రాజెక్ట్ ని జి పూజిత అనే విద్యార్థిని టీచర్ జి ఇంద్రజా సూచనలతో తయారు చేసినట్లు అయన తెలిపారు ఈ శబ్దర్భంగా విద్యార్థిని కి వుపాద్యాయురాలకు అభినందించారు ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్లాస్టిక్ బాగ్స్ వాడకానికి బధులు బయో బాగ్స్ వాడకం పెంచి పర్యావరణాన్ని ఎలా కాపాడవచ్చో తెలిపారని అన్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థినీలు పాల్గొన్నారు.

# సీతం గర్ల్స్ హాస్టల్‌లో రథసప్తమి వేడుకలు



**బాడంగి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:** స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో రథ సప్తమిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కళాశాల కరస్పాం డెంట్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డాక్టర్ బొత్స ఝాన్సి లక్ష్మి మరియు కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొత్స ఝాన్సి లక్ష్మి విద్యార్థులకు రథ సప్తమి విశిష్ఠతను వివరిస్తూ, భూమిపై జీవరాశులు సుభిక్షంగా మనగలుగుతున్నారంటే అందుకు కారణం సూర్యుడే. సూర్యుడు ఏడు గుర్రాలు ఏడు వారాలకు సంకేతాలు. ఈ ఏడు గుర్రాలను వేదఛందస్సులు అని అంటారు. గాయత్రి, త్రిష్టుప్, జగతి అనుష్టుప్, పంక్తి, బృహతి, ఉష్ణిక్ అనే ఏడు గుర్రాల రథంపై భానుడు స్వారీ చేస్తాడు. మేషం నుంచి మీనం వరకు ఉన్న పన్నెండు రాశుల్లో ప్రయాణిస్తారు. ఈ 12 రాశులను పూర్తి చేయడానికి సూర్యర థానికి ఏడాది సమయం పడుతుంది. సూర్యజయంతి అంటే సూర్యుడి పుట్టినరోజు కాదు.. రథాన్నెక్కి సూర్యుడు సాగించే ప్రయాణం ఈ రోజు నుంచి మొదలవు తుంది అని పేర్కొన్నారు. ఈ సదర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ సూర్యకాంతిలోని కిరణాల ప్రభావం వల్లే శరీరానికి సహజ సిద్ధంగా విటమిన్ 'డి' లభిస్తుంది. సూర్యకిరణాలు శరీరంపై తప్పక ప్రసరించాలి. అందుకే వైదిక వాఙ్మయం.. సంధ్యావందనం, సూర్యనమస్కారాలు మొదలైన ప్రక్రియల్ని ప్రవేశపెట్టింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామమూర్తి,చీఫ్ వార్డెన్ కెప్టెన్ సత్య వేణి ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సూర్య నమస్కారాలు ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

**ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ**



**చీపురుపల్లి, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** సూర్యనమస్కారాలు ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ అన్నారు. ఆశయ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో రథసప్తమి సందర్భంగా శుక్రవారం స్థానిక జి.వి.ఆర్. కళాశాల క్రీడా మైదానం ఆవరణలో యువతకు సూర్యనమస్కారాలపై అవగాహన, వాటి ఉపయోగాలు గురించి వివరించారు. రమణ మాట్లాడుతూ ప్రకృతిలో సూర్యుడు పాత్ర కీలకమైనదని, రుగ్వేదంలోను సూర్యనమస్కారాలు చేయడం వెనుక దాగిన కారణాలు కూడా ఆర్చర్య పరచక మానవన్నారు. కార్యక్రమంలో ఆశయ సభ్యులు రమణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం

## సూర్య పీఠంలో రథసప్తమి వేడుకలు

**బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**



**పార్వతీపురం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** స్థానిక సూర్య పీఠం లో రథసప్తమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య జరిగాయి. ఉదయం నుంచి ఆది దేవుడి దర్శనం కోసం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేసి ,ఎక్కడికక్కడ మంచినీరు తో పాటు ప్రసాదాన్ని వాలంటీర్ల సహకారంతో పంపిణీ చేశారు. మహిళలు వృద్ధులను దృష్టిలో ఉంచుకొని వారికి ప్రత్యేక దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రథసప్తమి సందర్భంగా పట్టణం నుంచే కాకుండా సమీప గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో స్వామివారి దర్శనం కోసం కొంతసేపు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. భానుడి ప్రతాపం అధికంగా ఉండడంతో మహిళలు వృద్ధులు ఎండ తీవ్రతకుకొంత ఇబ్బందులకు గురయ్యారు. త్వరితగతన స్వామివారి దర్శనం చేయించి భక్తులకు బయటకు పంపించే ప్రయత్నం చేశారు. మాఘహేళ లో భాగంగా సప్తమి రోజు సూర్య భగవాన్ కి ప్రత్యేక పూజలు వ్రతాలు హోమాలు నిర్వహించారు. మహిళలైతే కుటుంబ సభ్యులతో కలిసి నోముల నుంచి ప్రత్యేక ప్రసాదాలు వంటవరకు నిర్వహించారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

**: ఎమ్మెల్యే అలజంగి జోగారావు**

**పార్వతీపురం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని వాతావరణ సమతుల్యత ప్రజల ఆరోగ్యానికి భవిష్యత్తు తరాల అవసరాలకు ఉపయోగపడుతుందని పార్వతిపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం పట్టణ బైపాస్ రోడ్డులోని ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం మున్సిపల్ అధికారుల సహకారంతో చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ సింహాచలం చైర్పర్సన్ బోను గౌరీ సంబంధిత సచివాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్య నివారణకు పర్యావరణ పరిరక్షణకు మొక్కల ఎదుగుదల ఎంతో ఉపకరిస్తుందని విశ్వంలో ఆక్సిజన్ విలువలు కలకాలం నిలిచేలా మొక్కలు తోడ్పడుతాయని ప్రతి పౌరుడు బాధ్యతగా తనకు అవకాశం ఉన్న మేర మొక్కలను నాటి సమతుల్యతను



కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలు నాయకులు బొంగురాజు తదితరులు పాల్గొన్నారు.

# 20న యువతకు ఉపన్యాస పోటీలు



**పార్వతీపురం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:** యువతకు ఉపన్యాస పోటీలను ఈ నెల 20వ తేదీన నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి కె వెంకట్ ఉజ్వల్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆదేశాల మేరకు వీటిని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. న్యూఢిల్లీ పార్లమెంట్ భవనంలో జరిగే లిజాతీయ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్స్ – 2024 అనే కార్యక్రమంలోలి భాగంగా పార్లమెంట్ లో ప్రసంగించే అవకాశం కోసం ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు వెంకట్ ఉజ్వల్ తెలిపారు. పార్వతీపురం జిల్లాలో 18 – 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతి యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని, ఈ పోటీలో భాగంగా లిఫ్రమ్ ఆత్మనిర్భార్ భారత్ టు విక్సిత్ భారత్ మేకింగ్ ఇండియా ఎ గ్లోబల్ లీడర్ ఎంపవరింగ్ ది ఫ్యూచర్ అనే అంశాలపైలి ఈ ఉపన్యాస పోటీలు ఉంటాయని అన్నారు. జిల్లాలో గెలుపొందిన విజేత రాష్ట్రస్థాయి, అచ్చట నుండి దేశ స్థాయిలో పోటీలు ఉంటాయని చెప్పారు. దేశ స్థాయిలో గెలిచిన విజేతలకు నగదు బహుమతులు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. లిజిల్లాస్థాయి పోటీలు ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్లైన్ వర్చ్యువల్ మోడ్ లోలి జరుగుతాయని తెలిపారు. పార్వతీపురం జిల్లాలోని యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 7036485273 ఫోన్ నంబరుకు సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

# చర్చకు మీరు సిద్ధమా..?

**వైసీపీ నేతలను ప్రశ్నించిన తెదేపా ఇన్‌చార్జ్ నిమ్మక**

**పాలకొండ, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వంపై మేము చేసిన ఆరోపణలు నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాం.. మీరే మాతో చర్చకు సిద్ధంగా ఉన్నారా అంటూ.. వైసీపీ ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్‌లకు పాలకొండ నియోజకవర్గం తెదేపా ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ సవాల్ విసిరారు. చర్చకు సమయం, వేదిక మీరు నిర్ణయిస్తే.. మేము రావడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. శుక్రవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. తనపై తప్పులు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మాట్లాడే అర్హత లేదనడం సరికాదన్నారు. ఎమ్మెల్యేగా తన తండ్రి, ఎంపీగా తాతలు విశిష్టమైన సేవలు అందించిన కుటుంబానికి చెందిన వ్యక్తినని, ఎన్నికల నిధులు తాను దుర్వినియోగం చేస్తానని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ విక్రాంత్ రూ.5కోట్లుతో ఎన్నికల ముందుగా అడ్డంగా పోలీసులకు దొరికిన విషయం మీరు మారిచిపోయారా అని గుర్తు చేశారు. గిరిజన సామాజిక వర్గానికి ఏమి చేశారని ప్రశ్నించారు. బోయివాల్మీకులను గిరిజనుల్లో కలపడాన్ని గిరిజనులంతా వ్యతిరేకిస్తే.. గిరిజన ఎమ్మెల్యేగా చెప్పుకుంటున్న కళావతి తనతోపాటు గిరిజనులపై తప్పుడు కేసులు బనాయించిన విషయం ఎవరూ మరిచిపోలేదన్నారు. వడ్డింగి, బత్తిలి, కొండలోవ లిఫ్టు ఇరిగేషన్ పనులకు తెదేపా హాయంలో నిధులు కేటాయిస్తే.. వాటిని వెనుక్కి మళ్లీంచారన్నారు. తోటపల్లికి తాము రూ.192 కోట్లు నిధులు మంజూరు చేస్తే.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం 8 శాతం పనులు మాత్రం జరిగాయన్నారు. బినామీలు పేరుతో ఇసుకను దోచుకుంటున్నారని, నెలవారీ ముడుపులు అందుకుంటున్నారన్నారు. ఎమ్మెల్సీ విక్రాంత్ భావమరిది కోరాడ రవి ఇసుక దందా చేస్తూ మీ ఇద్దరికి వాటాలు



పంచటం లేదా అని ప్రశ్నించారు. నాగావళి, వంశధార నదులను ఇద్దరు పంచుకున్నారన్నారు. వండువ గ్రామంలో రాయుడు చెరువు 50 ఏళ్లుగా మీ కుటుంబం అనుభవిస్తుందని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. నగర పంచాయతీలో డిగ్రీ కళాశాల దగ్గర 30 సెంట్లు అక్రమించుకున్నారని, గారమ్మ కాలనీలో 28 సెంట్లు సామాజిక అవసరాలకు గుర్తించిన స్థలాన్ని బినామీలు పేరుతో అక్రమించుకుని, లక్షలాది రూపాయులు చేతులు మారలేదన్నారు. ఒక్క పైసా కూడా నిధులు తీసుకురాలేని పరిస్థితిలో ఇక్కడ నాయుకులు న్నారన్నారు. 2024 ఎన్నికలలో మీకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు గంటా సంతోష్, జాడ శ్రీధర్, అంపోలు శ్రీను, సుంకరి అనిల్, తమ్మారావు, కిమిడి కాశీంనాయుడు, కోట సంగంనాయుడు తదితరులున్నారు.

# ఐటిడిఎ పెట్రోల్ బంక్ ప్రారంభం



**పాలకొండ, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** నగర పంచాయతీ పరిధిలోని సీతంపేట రోడ్డులో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్, ఐటీడీఏ పీవో కల్పనాకుమారిలు ప్రారంభించారు. ప్రారంభోత్సవం సంధర్భంగా పీవో మాట్లాడుతూ వాహనదారుల సౌకర్యార్థం పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశామని, వాహనదారులంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వీరితో పాటు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిఎస్పి జీ.వి కృష్ణారావు, నగర పంచాయతీ కమిషనర్ సర్వేశ్వరరావు, ఏపీవో రోసిరెడ్డి, పీహెచ్‌వో గణేష్, ఏటీడబ్ల్యువో మంగవేణి, సేల్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా ఐటీ విభాగం ఉపాధ్యక్షులుగా కొట్యాడ సూర్యనారాయణ



**అక్కయ్యపాలెం,ఫిబ్రవరి 16 మేజర్‌న్యూస్ :**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా ఐటి విభాగం ఉపాధ్యక్షులుగా కొట్యాడ సూర్యనారాయణ ను నియమిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ప్రకటన విడుదల చేసింది దివంగత ముఖ్యమంత్రి వర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత రాజశేఖర్ రెడ్డి ఆశయాల కోసం జగనన్న చేస్తున్న పోరాటంలో సూర్య నారాయణ జగన్ అన్న వెంట నడవడం మొదలుపెట్టారు పార్టీ కి సూర్యనారాయణ చేస్తున్న సేవలను గుర్తించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2016 లో విశాఖ ఉత్తర నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులుగా పార్టీ నియమించింది 2016 నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంతవరకు సోషల్ మీడియా లో సేవలందించారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సూర్యనారాయణ చేస్తున్న సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఇప్పుడు విశాఖ జిల్లా ఐటీ విభాగం ఉపాధ్యక్షులుగా నియమించింది తన మిద నమ్మకం తో విశాఖ జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీ వై. వి.సుబ్బారెడ్డి . కి, రాష్ట్ర మంత్రి వర్యులు మరియు రీజనల్ డిప్యూటీ కో – ఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్ కి విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు కి , విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె. కె.రాజు కి , విశాఖ జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు బోండా ఉమ మహేష్ కి ధన్యవాదములు తెలియజేశారు తనకి ఈ పదవి పార్టీ లో మరంత బాధ్యతను పెంచింది అని అన్నారు

## రాబోయే ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ తరపున సరైన అభ్యర్థి

### కొయ్య ప్రసాద రెడ్డి



భీమునిపట్నం, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ : రాబోయే ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గంకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా సరైన వారు (హాసిని వర్మరాజు) నిలబడుతున్నారనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్య ప్రసాద్ రెడ్డి తెలిపారు. మండలం లోని తాళ్ళవలస లో కాంగ్రెస్ అభ్యర్థి హాసిని వర్మరాజు భీమిలి నియోజకవర్గ విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా విచ్చేసిన కొయ్య ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలో అభివృద్ధి కుంటుబడిందనీ , విశాఖ జిల్లా లో ఉన్న వారికి అవకాశాలు ఇవ్వకుండా స్థానికేతురులకు అవకాశాలు ఇవ్వడం వలన సరైన అభివృద్ధి చెందడం లేదనీ చెప్పారు.సరైన నా యకత్వం లేకపోతే అభివృద్ధి అనేది కుంటుబడుతుందనీ అందుకే కాంగ్రెస్ తరుపున సరైన అభ్యర్థి బరిలోకి దిగుతున్నారనీ చెప్పారు. అప్పట్లో రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉండేటప్పుడే సంక్షేమ పథకాలు అమలు అయ్యావనీ చెప్పారు. ఇప్పుడు మాత్రం యూనివర్సిటీ లు రెట్టింపు అవుతున్నాయనీ, కేవలం 5 ఏళ్ళ కాలంలోనే 5 యూనివర్సిటీ లు రెట్టింపు అయ్యాయనీ, స్టీల్ ప్లాంట్ లో ఉద్యోగాలు చంద్రబాబు అధికారంలోకి ఉండేటప్పుడు ఏవిధంగా ఉండేదో ఇప్పుడు కూడా అదే ధోరణి లో ఉద్యోగాలు ఉన్నాయనీ అన్నారు.అంతేకాకుండా ఎయిర్ పోర్టు కూడా అభివృద్ధి కూడా కాంగ్రెస్ పార్టీ పరంగానే జరిగిందనీ చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం చాలా అధోగతి పాలవడం అందరికీ తెలుసునని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మాత్రమే రాష్ట్రం ను కాపాడుతుందనీ తెలిపారు.భీమిలి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీఎమ్మెల్యే అభ్యర్థిగా హాసిని వర్మరాజును గెలిపిస్తే స్థానికులకు అవకాశం ఇస్తామనీ చెప్పారు. బొత్స కు అవకాశం ఇస్తే ఏమీ మిగలదనీ ఎద్దేవా చేసారు. వైకాపా,టీడీపీ,జనసేన పార్టీలుస్థానికులు కు టిక్కెట్ రాకుండా చూస్తున్నారనీ అన్నారు. జగన్మోహన్ రెడ్డి సిద్దంగా ఉండండి యుద్ధం చేస్తామని అన్నారు.షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీ బలం పెరుగుతుందనీ, షర్మిల నాయకత్వం లో కలిసి పనిచేస్తామని అన్నారు.విశాఖ జిల్లా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఆత్మ గా వచ్చిన షర్మిల వస్తే కాంగ్రెస్ పార్టీ కు పండుగ వాతావరణం వచ్చినదనీ చెప్పారు. ఇప్పటికే భీమిలి నియోజకవర్గంలో 15 అప్లికేషన్ లు వచ్చాయనీ , రానున్న కాలంలో ప్రధానమంత్రి అయ్యాక ప్రత్యేక హెూదా ఇస్తామని రాహుల్ గాంధీ చెప్పారనీ, భీమిలి లో గంటా,అవంతి గెలిచి ప్రజలను మోసం చేసారని , కాంగ్రెస్ అభ్యర్థి గా మంచి వ్యక్తిని ఎన్నుకుం టారనీ కాంగ్రెస్ పార్టీ ని ముందుకు తీసుకుని వెలతారనీ తెలిపారు. ఎ.వి.ఎన్ వర్మ (హాసిని వర్మ) మాట్లాడుతూ నేను 2014 లో వైకాపా లో జాయిన్ అయ్యాయనీ నాన్ లోకల్ వాళ్ళకు తప్ప స్థానికంగా ఇక్కడ ఉన్నవారికి గుర్తింపు ఉండడం లేదనీ ఆవేదన వ్యక్తం చేసారు. మోడీ అదానీ కి ఆస్తులు అప్పగిస్తున్నారనీ ఇండియా లో రైతులకు ఎలాంటి వి చేయడం లేదనీ తెలిపారు. రాహుల్ గాంధీ సామాన్యప్రజలకు చేస్తున్న సేవలకు ముగ్ధుడను అయి కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అవడానికి ముందుకు వచ్చాననీ చెప్పారు. నన్ను ఎమ్మెల్యే గా గెలిపిస్తే భీమిలి ని అభివృద్ధి చేస్తాననీ హామీ ఇచ్చారు. భీమిలి ఈ 5 ఏళ్ల కాలంలోబాగా కుంటుపడిందనీ, అభివృద్ధి చేస్తానని చెప్పిన ప్రస్తుత వైకాపా శాసనసభ సభ్యులు ఎక్కడపడితే అక్కడ శంఖుస్థాపనలు చేయడం ,తన వెంట పదిమందిని తిప్పుకునేది కానీ ఒక్క అభివృద్ధి చేయలేదనీ అన్నారు. విజయసాయిరెడ్డికి ఆనందపురం లో 120 ఎకరాలు ఇచ్చారనీ , కానీ ఒక అంధ బడ్డీ కొట్టు వ్యాపారి కి అన్యాయం జరిగినప్పుడు ప్రస్తు త ఎమ్మెల్యే చూసీ చూడనట్లు వ్యవహరించడం బాధాకరమని అన్నారు.భీమిలి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే భూ కుంభకోణం,మైనింగ్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని, వై.ఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో అడుగు పెట్టినప్పుడే కాంగ్రెస్ పార్టీ కి బలం పుంజుకుందనీ, షర్మిల ఆధ్వర్యంలో పోరాటంకు సిద్ధంగా ఉన్నామనీ ,స్థానికులు ధైర్యంగా అడిగే అవకాశం ఉందనీ తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి కుమార్, గోవింద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## సెవెన్ అప్ నూతన ప్రచారం విడుదల

విశాఖపట్నం, ఫిబ్రవరి, 16 మేజర్‌న్యూస్: క్లియర్ రిఫ్రెషింగ్ డ్రింక్, సెవెన్ అప్ ఆహ్లాదకరమైన మలుపుతో వినియోగదారుల కు వైవిధ్యమైన అను భవాలను మళ్లీ పునరా విష్కరిం చడానికి సిద్ధపడింది. ఈ పానీయాల బ్రాండ్, తమ బ్రాండ్ అంబాసిడర్‌లు, రష్మిక మందన్న అనిరుధ్ రవిచందర్‌లతో కలిసి ఒక సరికొత్త ప్రచారాన్ని తీర్చి దిద్దింది . ఇది దక్షిణ భారతదేశంలోని స్పైసీ ఫుడ్ ప్రేమికుల కోసం సెవెన్ అప్ ని అత్యుత్తమ సహచరుడిగా నిలుపుతుంది. సాహసోపేతమైన అభి రుచిగల రుచుల కోసం వినియోగదారులలో శాశ్వతమైన కోరికలను పెంచడం మరియు మండే ఎండలలో సరైన పానీయాల ఎంపికగా సెవెన్ అప్ పట్ల ప్రేమను పెంచుకోవడానికి, మసాలాను సంపూర్ణంగా సమతుల్యం చేసే రిఫ్రె ష్ రుచిని అందిస్తుంది.'కార సారమా ఈట్, సెవెన్ అప్ రిపీట్' అనే పేరుతో ఉన్న ప్రచారం ను పాప్–సాంస్కృతిక సందర్భం ద్వారా చూస్తే 'ఈట్ స్పైసీ ఫుడ్ – డ్రింక్ సెవెన్ అప్ – రిపీట్' అని అనువదిస్తుంది. ఈ ప్రచారానికి సెవెన్ అప్ బ్రాండ్ అంబాసిడర్‌లు, రష్మిక అనిరుధ్‌లు స్క్రీన్ షేర్ చేసుకున్నారు.

# వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహెూత్సవంకు ఏర్పాట్లు

### ఈవో సూర్యనారాయణ వెల్లడి

### కళ్యాణముకు భారీగా తరలిరానున్నభక్తులు

### ఏర్పాట్లు చేస్తున్న దేవస్థానం అధికారులు

**గరుగుబిల్లి, ఫిబ్రవరి16, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణ మహెూత్స వమును ఘనంగా నిర్వహిం చేందుకు దేవస్థానం అధికా రులు ఏర్పాట్లు చేస్తున్నారు. తోటపల్లి గ్రామంలో పవిత్ర నాగావళి నది తీరమున స్వయం వ్యక్తమై వెలసి భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తున్న కలియుగ ఇలవేల్పు, ఆరాధ్య దైవం శ్రీవెంకటేశ్వర స్వామి, 1968–69 వ సంవత్సరంలో తోటపల్లి వద్ద శ్రీ వెంకటేశ్వర స్వామిగా ఉద్భవించారు. తదుపరి చుట్టు పక్కల గ్రామ స్తులందరూ





వీరఘట్టం వాస్త వ్యులైన డాక్టర్ నల్లాన సాంబ శివరావు అధ్యక్షతన కమిటీగా ఏర్పడి దేవాలయమును నిర్మాణం చేపట్టి 1972వ సంవత్సరంలో ప్రతిష్టిం చారు.అప్పటి నుండి శ్రీవెంకటే శ్వరస్వామి ఆలయం దినదిన ప్రవర్ధమానము చెందింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం ఆలయంలో మాఘ శుద్ధఏకా దశి రోజున శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణమును నిర్వ హిస్తున్నారు.ఈసందర్భంగాఈ నెల 20వతేదిన సాయంకాలం నాలుగు గంటలనుండి ఆలయ ప్రాంగణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్స వమును నిర్వహించనున్నారు. ఈ మేరకు ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన,ధ్వజారోహణం, వాస్తు–యోగీశ్వరహెూమము, విశేష హెూమములు, శాత్తుము రై, తదితర పూజా కార్య క్రమా లు జరగనున్నాయి. అదేవిధం గా ఉదయం 9 గంటలకు ఎదురు సన్నాహెూత్సవము, శ్రీస్వామివారి తిరువీధి మహెూ త్సవము తోపాటు పలు కార్యక్రమాలు జరుగుతాయని దేవస్థానం కార్యనిర్వా హణ అధికారి వి వి సూర్యనా రాయణ, తోటపల్లి శ్రీవెంకటే శ్వర స్వామి మరియు కోదండ రామస్వామి ఆలయాల ట్రస్ట్ బోర్డు చైర్మన్ మర్రాపు సత్యనా రాయణలు తెలిపారు. శ్రీవెంక టేశ్వర స్వామి కళ్యాణములో పాల్గొనే భక్తులు 500/రూపా యలు రుసుము చెల్లించి గోత్రనా మములతో పేర్లును నమోదు చేయించు కోవాలని కోరారు. ఈకళ్యాణ మహెూత్స వము కార్యక్రమమును ప్రముఖ యజ్ఞయాగకర్త, పలు దేవాలయాల ప్రతిష్టాపకులు, బ్రహ్మశ్రీ ఎస్ వి ఎల్ ఎన్ శర్మ యాజి



సంపూర్ణ పర్యవేక్ష ణలో,పాంచరాత్ర ఆగమశాస్త్ర పండితులు శ్రీమాన్ సత్తే నర సింహాచార్యులు,ఆలయ ప్రధా న అర్చకులు శ్రీ మాన్ వి వి అప్పలాచార్యులు, వి వి శశి ధర్ ఆధ్వర్యంలో పాణిగ్రహణ మహెూత్సవం అత్యంత వైభవంగా నిర్వహిం చనున్నా మని పేర్కొన్నారు. ఈమేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించాలని కోరారు

## విశాఖ ఉత్తర నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సంక్షేమమే నాలక్ష్యం

**అక్కయ్యపాలెం,ఫిబ్రవరి 16 మేజర్‌న్యూస్ :** 51వార్డులో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేసిన – కె.కె రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వార్డులో కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ ఆధ్వర్యంలో 2కోట్ల 34లక్షల 3వేలు రూపాయల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి,రిబ్బను కట్ చేసి ప్రారంభోత్సవం చేసారు.అంబేద్కర్ కోలనిలో 39లక్షలు రూపాయలు వ్యయంతో నిర్మించిన కళావేదిక ప్రారంభోత్సవం.. విద్యానగర్లో 19లక్షలు 95వేలు రూపాయలు వ్యయంతో నిర్మించిన బిటి రోడ్లు ప్రారంభోత్సవం..రాజీవ్ నగర్లో 18లక్షలు రూపాయలు వ్యయంతో నిర్మించిన బిటి రోడ్లు ప్రారంభోత్సవం..లగాంధీనగర్ మరియు ఈస్ట్ పార్కు ప్రాంతంలో 39లక్షలు 74వేలు రూపాయలు వ్యయంతో నిర్మించిన బిటి రోడ్లు ప్రారంభోత్సవం.. కళింగనగర్లో 19లక్షలు 20వేలు రూపాయలు వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు మరియు సీసీ కాలువలు ప్రారంభోత్సవం..వుడాకోలని ప్రాంతంలో 98లక్షలు 41వేలు రూపాయలు వ్యయంతో నిర్మించిన బిటి రోడ్లు ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్,పార్టీ మండల అధ్యక్షులు అల్లు



శంకరరావు,50వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్,రాష్ట్ర మహిళ విభాగం వైస్ ప్రెసిడెంట్ పేడాడ రమణికుమారి, భరణి, రత్నాకర్,అంబటి శైలేష్ ,క్రిష్ణారావు మాస్టర్,పైడి శ్రీను,దిడ్డి రమేష్,విశ్వ నాద రాజు, రాజాంరాజు, అమర్ రెడ్డి,తిరుమలరావు,వై.వరలక్ష్మీ,దమయంతి,శ్యామ్,రత్నం,వప్పల లక్ష్మణ్,రామ్మోహన్,పొన్నాడ అప్పారావు, నూకరాజు, కన్నబాబు, యం. శ్రీను,త్రినాథ్,అప్పలనాయుడు,కె.అప్పారావు,ఆర్.అప్పారావు,ఆర్.పైడిరాజు,ఆర్.రమణ,రాజేశ్వరావు,గణేష్,వినోద్,శివ శంకర,సాయి మాస్టర్,అంబేద్కర్ కోలని పెద్దలుమహిళలు,గాంధీ నగర్ పెద్దలు%ు%మహిళలు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రథ సప్తమి వేడుకలు



భీమునిపట్నం, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :స్థానిక కృష్ణాకాలనీ కొండపై వున్న శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు ఉదయం సూర్య ప్రభ వాహనం లోస్వామి వారికి రథ సప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించడం మైనది. ఈ కార్యక్రమం లో గాడు అప్పలనాయుడు, రేలంగి వెంకట అప్పలనరసయ్య,చందు, ఎం. సత్యానందం, కె. ముత్యాలరావు, కె. సన్నిబాబు, బి. బాలాజీ, గాడు ఆనంద్, ఎం. శంకర్, ఏ. శ్రీను, అప్పన్న, నక్కిల చంటి మరియు ప్రధాన అర్చకులు జి . అప్పలచారి పాల్గొన్నారు

## దాన్ ఫౌండేషన్ కార్యాలయం ను ప్రారంభించిన డిప్యూటీ మేయర్ సతీష్



**అక్కయ్యపాలెం,ఫిబ్రవరి 16 మేజర్‌న్యూస్ :** విశాఖ ఉత్తర నియోజకవర్గం స్థానిక 46వ వార్డులో, శాంతినగర్ దగ్గర, జీవీఎంసీ 49.50 లక్షల నిధులతో నిర్మించినటువంటి జి ప్లస్ టు కార్యాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ ని స్థానిక కళాంజలి దాన్ ఫౌండేషన్ వారికి జీ.వీ.ఎం.సీ వారు కేటాయించి ఉన్నారు. ఈరోజు దాన్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ శైలజ గారు మరియు దాన్ ఫౌండేషన్ సభ్యులు కలిపి డిప్యూటీ మేయర్ సతీష్ చే ప్రారంభింప చేశారు. ఈ సందర్భంగా దాన్ ఫౌండేషన్ సభ్యులు గౌరవ నెడ్ క్యాప్ చైర్మన్ మరియు ఉత్తర నియోజకవర్గం శ్రీ కెకె రాజు కి మరియు కటుమూరి సతీష్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా గౌరవ సతీష్ మాట్లాడుతూ వార్డులో సంబంధించి 80 శాతం పనులు 25 కోట్ల రూపాయలతో చేశామని త్వరలో మిగిలిన పెండింగ్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని సభ్యులకు తెలియజేశారు, అదేవిధంగా వారందరూ కూడా గౌరవ సతీష్ ని సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దాన్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ శైలజ గారు మరియు ఆర్పీలు దాన్ ఫౌండేషన్ సభ్యులు మరియు స్థానిక శాంతినగర్ అధ్యక్షులు దూది నర్సింగరావు మాజీ అధ్యక్షుడు ఎన్ అప్పారావు అందరు కూడా పాల్గొన్నారు.

## లోకేష్ శంఖారావంను విజయవంతం చేయండి..!



భీమునిపట్నం, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు భీమిలి నియోజకవర్గం టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేసారు.శనివారం సాయంత్రం 5 గం. లకు భీమిలి నియోజకవర్గం చిట్టివలస బంతాట మైదానంలో నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని గంటా నూకరాజు ఒక ప్రకటనలో తెలియజేసారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుండి ప్రారంభించిన శంఖారావం కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని అన్నారు. ఇది వైకాపా ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నాందని అన్నారు. టిడిపి, జనసేన అధికారంలోకి వస్తే ఉమ్మడి ప్రభుత్వం చేపట్టే సూపర్ సిక్స్ పథకాలను ఎలా అమలు చేస్తారనే విషయంపై నారా లోకేష్ వివరణ ఇస్తారని చెప్పారు. అధికారంలోకి వస్తే ఉమ్మడి ప్రభుత్వం చేపట్టే సూపర్ సిక్స్ పథకాలను ఎలా అమలు చేస్తారనే విషయంపై నారా లోకేష్ వివరణ ఇస్తారని చెప్పారు.

# తెలుగుదండు పాలికేక

- ఆరేళ్లుగా ఎదురు చూశాం
- పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి మన గళం

విశాఖపట్నం, ఫిబ్రవరి, 16 మేజర్‌న్యూస్: తెలుగు భాష పరిరక్షణ మాట ఎలా ఉన్నా మాతృ భాష ను మృత భాషగా చేస్తున్న ప్రమాదకర పరిస్థితుల నుండి కాపాడుకుందాం రండి అని తెలుగు దండు వ్యవస్థాపకులు పరవస్తు ఫణి శయన సూరి పిలుపునిచ్చారు.శుక్రవారం ఉదయం జీవీఎంసీ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహహం వద్ద ఒక రోజు ఉపవాస దీక్ష ను సూరి పూనుకున్నారు. ఈ సందర్భంగా సూరి మాట్లాడుతూపదేళ్ళుగా మనం.. "ప్రత్యేక హెూదా కోసం, రాజధాని నిర్మాణం కోసం, పోలవరం ఆనకట్ట కోసం,తెలుగుభాష రక్షణ కోసం, విశాఖ ఉక్కును (నాలుగేళ్ళుగా) నిలబెట్టుకోవడం కోసం".. ఉద్యమాలు చేసాం అన్నారు. మన పాలకులు మాత్రం.. "నాన్నా పులి వచ్చే" కథలాగామనలను నమ్మిస్తూనే ఉన్నారు అన్నారు. "అడవిలో అయ్యాఅన్నట్లు" ఎందరిని కలిసినా, ఎన్ని విన్నపాలు చేసినా.. కాళ్ల నొప్పులు, ఆయాసం తప్ప ఒగిందేమీలేదు. అందుకే.. "తెలుగు దండు" ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొనాలని సంకల్పం చెప్పుకొంది.యువత భాగస్వామ్యంతో కదంతొక్కి, పార్లమెంటు గడపతొక్కి, సత్యాగ్రహం/ఆత్మత్యాగం చేసైనామన ఆంధ్రజాతి హక్కులను సాధించు కుందాం..!అని సూరి వెల్లడించారు.విశాఖ నుంచి "తెలుగు దండు" పార్లమెంటుకు పోటీ చేస్తోందని,మూడంచెల ప్రజా ఉద్యమం



మూడేళ్లలో..కనీసం ఈ మూడు కార్యాలు సాధిస్తానని, ప్రాణత్యాగం చేసైనా..!మాట నిలబెట్టుకోలేక పోతే.. రాజీనామా చేసి..చెప్పు మెడలో కట్టుకు తిరుగుతాను అని ఆయన ప్రతిన పూనారు. మీ ఓటుతో నాకు మద్దతివ్వండి అని కోరారు.పార్లమెంటులోనే పంచాయితీ పెడదాంపోరాడుదాం.. సాధించి తీరుదాం..! అన్నారు. "ఓటును అమ్ముకోవద్దు" అని పిలుపునిచ్చారు. మన ఓటఈ తరం చరిత్రని మార్చబోతుంది.. నమ్మండి..!!ఉద్యమానికి మీ సేవలు అందించాలనుకుంటే... నన్ను పార్లమెంటుకు ఎంపిక చేసి పంపండి అని సూరి కోరారు

## అనకాపల్లిలో పట్టణంలో 19వ తేదీన నారా లోకేష్ శంఖారావం

### సభను విజయవంతం చేయాలి.

### - మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ.



అనకాపల్లి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్: మండలంలోని తుమ్మపాలలో బంగారురాజు కళ్యాణ మండపంలో అనకాపల్లి మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ అమరావతిలో జగన్ రెడ్డి చేసిన విధ్వంసం బయటపడుతుందనే రాజధాని ఫైల్స్ సినిమా నిలిపివేస్తున్నారని విమర్శించారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరవేయడంలో బూత్ , యూనిట్, క్లస్టర్ ఇంఛార్జిలు ముఖ్య భూమిక పోషించాలి అన్నారు. నారా లోకేష్ శంఖారావం సభలతో జగన్ రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. ఈ నెల 19వ తేదీన అనకాపల్లి పట్టణంలో జరిగే నారా లోకేష్ శంఖారావం సభను విజయవంతం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు దాడి రత్నాకర్, కర్రి బాబీ, కొణతాల శ్రీనివాసరావు, మండలంలోని బూత్ యూనిట్, క్లస్టర్ ఇంఛార్జిలు, కుటుంబ సాధికార సారథులు, వార్డు కమిటీ సభ్యులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు

# టోల్గేట్ వద్ద లారీ ఓనర్స్ డ్రైవర్లు ధర్నా



ఆనందపురం ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్:లారీ డ్రైవర్ల పై పార్లమెంటులో ప్రవేశపెట్టిన 106(2) జీవోను రద్దు చేసేవరకు పోరాటాలు ఆగవని లారీ ఓనర్స్,డ్రైవర్ యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు శనివారం దుక్కవానిపాలెం టోల్గేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారు మట్లాడుతూ పొట్ట కూటి కోసం డ్రైవర్లు వృత్తిని చేపట్టి ఎన్నో కష్టమైన పనులను చేపడుతూ జీవనోపాధి పొందుతున్నా మన్నారు. ప్రమాదవసత్తు సంభవించిన సంఘటనలకు డ్రైవర్ను బాదులు చేస్తూ కఠిన చర్యలు తీసుకోవడం సరికాదన్నారు రోడ్డు ప్రమాదాలు సంభవిస్తే డ్రైవర్లకు పది సంవత్సరాల జైలు శిక్ష తో పాటు 7 లక్షల రూపాయల అపరాధరుసుమును వేయడం సరికాదు అన్నారుఈ సందర్భంగా సింహాద్రి లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంక శ్రీను మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు లేక లారీ వృత్తిని చేపడుతున్న వారికి కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం తగదు అన్నారు డ్రైవర్ల సమస్యలను పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదన్నారుఈ కార్యక్రమంలో శ్రీ సింహాద్రి లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆనందపురం అధ్యక్షులు బంక శ్రీను ,సెక్రెటరీ కోరాడ శీను, క్యాషియర్ రెడ్డి శ్రీరాములు, గౌరవాధ్యక్షులు కోరాడ గురు నాయుడు, ఉపాధ్యక్షులు బంక నారాయణప్పుడు , మతికాన అప్పలరాజు, ఉప కార్యదర్శి లు ,దొంతల సత్యం, ఎడ్ల శ్రీరామ్ మూర్తివిశాఖ జిల్లా డ్రైవర్లు ఓనర్లు క్వారీ లారీ అసోసియేషన్ అధ్యక్షులు ఎంవి రమణ, కార్యదర్శి కే రమణ, ట్రెజరర్ మాధవరావు, మణికంఠ లారీ అసోసియేషన్ అధ్యక్షులు రాంబాబు, కార్యదర్శి జగ్గారావు, శ్రీ దుర్గా మోటార్స్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి సూర్యనారాయణ కార్యదర్శిపూడి అప్పారావు, బి పైడి నాయుడు, డ్రైవర్లు ఓనర్లుతదితరులు పాల్గొన్నారు

## అమేజాన్ పే సౌకర్యవంతమైన డిజిటల్ వాలెట్

విశాఖపట్నం మేజర్ న్యూస్ : 16 ఫిబ్రవరి '24: అమేజాన్ పే బ్యాలెన్స్ తోప్రతిరోజూ చెల్లింపుల కోసం ఇబ్బందిరహితమైనసర్వత్రా నిలిచిన పరిష్కారాన్ని పొందచ్చని, మీడియా ప్రతినిధి తెలిపారు పేమెంట్‌యాప్స్ మధ్య మారడం, వివిధ చెల్లింపు పద్ధతులనువినియోగించడం, చెల్లింపు వివరాలు నమోదుచేయడం, ప్రతి లావాదేవీ కోసం ఓటీపీలు, చెక్ అవుట్ గేట్ వేస్ సమయం ముగియడానికి ముందు లావాదేవీలు పూర్తిచేయడానికి హడావిడిపడటం వంటి ఆందోళనల కువీడ్కోలు చెప్పొచ్చని . అన్ని చెల్లింపుల అవసరాలకుఅంటే మీరు ఆహారం కోసం ఆర్డర్ చేస్తున్నా, ఆన్ లైన్‌షాపింగ్ చేస్తున్నా, క్యాబ్స్ బుక్ చేస్తున్నా లేదాయుటిలిటి బిల్స్ చెల్లిస్తున్నా అమేజాన్ పే బ్యాలెన్స్ ఏకైక పరిష్కారంగా నిలుస్తుందన్నారు. అకౌంట్ స్టేట్మెంట్ లో బహుళఎంట్రీస్ ఉండవని వేగవంతంగా, 1–క్లిక్ చెల్లింపులు. వేగవంతమైన, సురక్షితమైన నమ్మకమైన బహుమానపూర్వకమైన చెల్లింపు నిరంతరంగా ఆనందించవచ్చన్నారు అంతే కాదు – అమేజాన్ పే వాలెట్ వాడ డం వలన వేగవంతమైన చెల్లింపుల సౌకర్యంతో ఉత్తేజభరితమైన బహుమానాలు పొందవచ్చన్నారు

## మూడవరోజుకు చేరుకున్న భీమిలి జెఏసిల ధర్నా

భీమునిపట్నం, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ : తమ సమస్యలను ప్రభుత్వం తక్షణ మే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పింఛన్ దారులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన చేపట్టారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల ఏపీజేఏసీ పిలుపుమేరకు ఉద్యమ కార్యచరణ లో భాగంగా మూడవ రోజు శుక్రవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. ప్రతీనెల ఒకటవ తేదీన జీతాలు ఇవ్వాలని,30% ఐ ఆర్,పెండింగ్ లో డి.ఎ లు విడుదలచేయాలని, ఉద్యోగులకు ఇళ్ళు స్థలాలు ఇవ్వాలని తదితర డిమాండ్ లతో ఈ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ల సంఘం భీమిలి తాలూకా సహ అధ్యక్షులు ఎం లోవ రాజు, కార్యదర్శి కె సాయిబాబా సంఘం మాజీ అధ్యక్షులు కె ముత్యాలరావు, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు టి భీమారావు, కార్యదర్శి ఎం ఆనందరావు, జిల్లా కౌన్సిలర్ వి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

